జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

రంగారెడ్డి సోమవారం 10 ఆగస్టు 2026 సంపుటి : 17 సంచిక : 19 పేజీలు : 8 వెల : 1/- RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం – పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ – 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా – 2081, ఆషాఢము 16 అమాంత – 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



- రాత్రి 12 గంటల వరకు ఎన్యూమరేషన్ ఫారాలు తీసుకోవాలని బీఎల్ఓలకు ఆదేశం
- ఫారం ఇవ్వకుంటే ముసాయిదా ఓటర్ల జాబితాలో పేరు తొలగింపు
- భవిష్యత్తులో పౌరులకు కీలకంగా మారనున్న సర్--2026 జాబితా
- తుది జాబితాలో పేరు లేకుంటే భవిష్యత్తులో చిక్కులు
- మళ్లీ కొత్త ఓటరుగా దరఖాస్తు చేసుకోవాలంటే తిప్పలు

# సర్.. నేడే ఆఖరు

హైదరాబాద్: ఓటర్ల జాబితా ప్రత్యేక విస్తృత సవరణ (సర్)--2026 కార్యక్రమంలో భాగంగా మీ ఎన్యూమరేషన్ ఫారాన్ని పూరించి మీ ప్రాంత బూత్ స్థాయి అధికారి (బీఎల్ఓ)కి ఇంకా సమర్పించలేదా? అయితే త్వరపడండి. పూరించిన ఎన్యూమరేషన్ ఫారాలను బీఎల్ఓలకు సమర్పించడానికి గడువు నేటితోనే ముగియనుంది. ఫారం ఇవ్వకుంటే ఈ నెల 17న ప్రచురించనున్న సర్ ముసాయిదా ఓటర్ల జాబితాలో మీ పేరును తొలగించనున్నారు. ఒకవేళ ముసాయిదా జాబితాలో పేరు తొలగిస్తే మళ్లీ కొత్తగా ఓటరుగా నమోదు కావడానికి ఫారం--6 దరఖాస్తు చేసుకోక తప్పదు. దీనికితోడు సర్--2002 ఓటర్ల జాబితాలో ఉన్న మీ ఓటు లేదా మీ బంధువుల ఓట్ల వివరాలను స్వీయధ్రువీకరణ ఫారంలో నింపి ఇవ్వాల్సి ఉంటుంది. సర్ షెడ్యూల్ ప్రకారం ఆగస్టు 17 నుంచి సెప్టెంబర్ మధ్య కాలంలో కొత్త ఓటర్ల నమోదుకు దరఖాస్తుతోపాటు ముసాయిదా జాబితాపై అభ్యంతరాలను స్వీకరిస్తారు. ఈ వ్యవధిలో ఫారం--6 దరఖాస్తు చేసుకున్న వారికి ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి(ఈఆర్వో) నోటీసులు జారీ చేసి విచారణకు పిలుస్తారు. విచారణకు హాజరై కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) నిర్దేశించిన 12 రకాల ధ్రువీకరణ పత్రాల్లో ఏదో ఒక పత్రాన్ని పుట్టిన తేదీ, నివాస చిరునామాగా చూపించాల్సి ఉంటుంది. ఇన్ని ఇబ్బందులను తప్పించుకోవాలంటే నేడు (సోమవారం) మీ ఎన్యూమరేషన్ ఫారాన్ని పూరించి మీ ప్రాంత బీఎల్ఓకు అప్పగించాలి. భవిష్యత్తులో సర్--2026 ఓటర్ల జాబితా పౌరులకు కీలక ఆధారంగా మారనుంది. అక్టోబర్ 19న ప్రచురించే తుది ఓటర్ల జాబితాలో పేరు రాకుంటే భవిష్యత్తులో చిక్కులు ఎదురయ్యే అవకాశ ఉంది. రాష్ట్రంలో మొత్తం 3,38,26,448 మంది ఓటర్లుండగా, ఆదివారం సాయంత్రం 6 గంటల సమయానికి 2,64,30,494 మంది (78.14 శాతం) ఓటర్లు తమ ఎన్యూమరేషన్ ఫారాలను సమర్పించారు. ఆదివారం 19,376 మంది మాత్రమే ఫారాలు సమర్పించారు. చివరి రోజు సోమవారం రాత్రి 12 గంటల వరకు ఫారాలు తీసుకోవాలని బీఎల్ఓలకు ఆదేశించినట్లు జీహెచ్ఎంసీ అధికారి ఒకరు తెలిపారు. ఆ తర్వాత ఫారాలు సమర్పించడానికి గడువు ముగియనుంది. ఎన్యూమరేషన్ ఫారాలు తీసుకున్న వారిలో ఇంకా 4,88,532 మంది ఓటర్లు వాటిని పూరించి బీఎల్ఓలకు సమర్పించాల్సి ఉంది. ఫారాలు తీసుకోని వారిని సైతం పరిగణలోకి తీసుకుంటే మొత్తం 73,95,954 మంది (21.86 శాతం) ఓటర్లు ఇంకా ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించలేదు.




# యువతే కాంగ్రెస్ బలం..!



చేవెళ్లలో ఇండియన్ యూత్ కాంగ్రెస్ (ఐవైసీ) ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్గారి కార్తీక్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే కాలే యాదయ్య ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేశారు. అనంతరం నాయకులు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 1960 ఆగస్టు 9న ప్రారంభమైన ఇండియన్ యూత్ కాంగ్రెస్ దేశ యువతను రాజకీయాల్లోకి తీసుకురావడంలో కీలకపాత్ర పోషించిందన్నారు.

# ఆర్థిక కారణాలతో ఉద్యోగావకాశాలు కోల్పోవద్దు...




ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

- ఎంఆర్ఆర్ ఫౌండేషన్, మల్ రెడ్డి యువశక్తి నేతృత్వంలో ఉచితశిక్షణ... పోలీస్ ఉద్యోగార్థుల నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభించిన ఎమ్మెల్యే...
- నియోజకవర్గంలోని యువతను ఉన్నతస్థాయిలో నిలబెట్టే సంకల్పం.... జీవితంలో ఎదిగేందుకు వేసే ప్రతీ అడుగులో అండగా ఉంటాం...
- ఆదర్శంగా నిలిచేలా ఎదగాలని మల్ రెడ్డి రంగారెడ్డి పిలుపు... పోలీస్ నోటిఫికేషన్ల విషయమై సీఎంతో మాట్లాడతానని హామీ...
- అభ్యర్థుల నుంచి తొలిరోజు విశేష స్పందన... గెలుపే లక్ష్యంగా ముందడుగు వేయాలని అభిషేక్


# డప్పు మోగింది.. ఊరు ఊగింది!



- కే.ఎన్.ఆర్ గ్రూప్ ఆధ్వర్యంలో ఘనంగా బోనాల వేడుకలు..
- సరికొత్త డప్పుల విన్యాసాలతో ఊరంతా ఉత్సాహం
- కొత్త కుండల్లో బోనాలు.. సాంప్రదాయ వస్త్రధారణలో మహిళల సందడి?
- అమ్మవారికి నైవేద్యాలు సమర్పించిన మహిళలు.. గ్రామ సుఖసంతోషాల కోసం ప్రత్యేక పూజలు

# పరిగి నియోజకవర్గంలో ఎస్ఐఆర్ వంద శాతం పూర్తి

**ఏఎస్డి (గైర్హాజరు, బదిలీ, మరణం) వివరాల నమోదు పూర్తి -నేటితో ప్రత్యేక సవరణ కార్యక్రమానికి ముగింపు**




**పరిగి, ఆగష్టు 09 (ప్రజాజ్యోతి):** పరిగి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్ ) కార్యక్రమం 100 శాతం పూర్తయిందని ఎన్నికల అధికారులు తెలిపారు. గైర్హాజరైన, శాశ్వతంగా బదిలీ అయిన, మరణించిన ఓటర్ల (ఏఎస్డి) వివరాల నమోదు ప్రక్రియ కూడా పూర్తికాగా, నేటితో ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమానికి గడువు ముగియనుంది. నియోజకవర్గంలోని మొత్తం 2,76,260 మంది ఓటర్లకు సంబంధించిన ఈఎఫ్‌ల (ఎన్యూమరేషన్ ఫాం) పంపిణీ 100 శాతం పూర్తయింది. మొత్తం 2,23,368 ఈఎఫ్‌లు డిజిటలైజ్ చేయబడి 80.85 శాతం డిజిటలైజేషన్ నమోదైంది. అలాగే 2,23,365 ఈఎఫ్‌లను బీఎల్‌వోలు ధృవీకరించారు. మండలాల వారీగా పరిశీలిస్తే పరిగి రూరల్ మండలం 88.51 శాతం డిజిటలైజేషన్‌తో అగ్రస్థానంలో నిలవగా, కుల్కచెర్ల 82.96 శాతం, చౌడాపూర్ 81.63 శాతం, దోమ 81.40 శాతం, గండీడ్ 80.62 శాతం, మహ్మదాబాద్ 79.97 శాతం డిజిటలైజేషన్ సాధించాయి. పరిగి మున్సిపాలిటీలో 72.06 శాతం డిజిటలైజేషన్ నమోదైంది. నివేదిక ప్రకారం మొత్తం 52,884 యూఈఎఫ్‌లు (యూఈఎఫ్) గుర్తించగా, వాటిలో 11,499 మరణించిన ఓటర్లు, 23,921 శాశ్వతంగా బదిలీ అయినవారు, 11,662 ఇప్పటికే నమోదైనవారు, 5,669 గైర్హాజరైనవారిగా గుర్తించారు. నియోజకవర్గంలోని 305 మంది బీఎల్‌వోలు, 305 పోలింగ్ కేంద్రాల పరిధిలో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశారు. ఎన్నికల అధికారులు, సిబ్బంది, బీఎల్‌వోలు సమన్వయంతో పనిచేసి ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసినట్లు అధికారులు వెల్లడించారు.

# యువతే కాంగ్రెస్ బలం..!

## చేవెళ్లలో ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలు



**చేవెళ్ల, ఆగస్టు 9(ప్రజా జ్యోతి):** చేవెళ్లలో ఇండియన్ యూత్ కాంగ్రెస్ (ఐవైసీ) ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్గారి కార్తీక్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే కాలే యాదయ్య ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేశారు. అనంతరం నాయకులు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 1960 ఆగస్టు 9న ప్రారంభమైన ఇండియన్ యూత్ కాంగ్రెస్ దేశ యువతను రాజకీయాల్లోకి తీసుకురావడంలో కీలకపాత్ర పోషించిందన్నారు. యువతను నాయకులుగా తీర్చిదిద్దడంలో యూత్ కాంగ్రెస్ చారిత్రాత్మక పాత్ర పోషించిందని చెప్పారు. యువత ప్రజాసేవలో ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మున్సిపల్ చైర్మన్ సమత వెంకట్ రెడ్డి, వైస్ చైర్మన్ రాము గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ రాములు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మల్గారి జనార్దన్ రెడ్డి, బల్వంత్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్లు శైలజ ఆగిరెడ్డి, ధవల్గారి గోపాల్ రెడ్డి, మద్దెల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ పడాల ప్రభాకర్, శంకర్, మోహన్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు యాదవ్, మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ లియాకత్, సోషల్ మీడియా కో కోఆర్డినేటర్ మహేశ్వర్ రెడ్డి లక్ష్మణ్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, రామ్ రెడ్డి, హరీష్, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ పి ప్రశాంత్ రెడ్డి, సింగప్పగూడ యూత్ ప్రెసిడెంట్ జాఫర్, నవీన్ గౌడ్, మండల గ్రామస్థాయి నాయకులు యువజన సంఘాల ప్రతినిధులు వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ యువ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సైబరాబాద్ లో వీకెండ్--స్పెషల్ డ్రంక్ డ్రైవ్..311 మందిపై కేసులు

**సైబరాబాద్ ట్రాఫిక్ ఏడిసిపి అడ్మిన్ జి నరేందర్**



సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వీకెండ్ స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ లో భాగంగా సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారని సైబరాబాద్ ట్రాఫిక్ ఎడిసిపి అడ్మిన్,జి నర్టటందర తెలిపారు.ఈ డ్రైవ్‌లో భాగంగా 311 మందిని అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేశారు.238 ద్విచక్ర వాహనదారులు,16 ఆటోలు,56 కార్లు, 01 హెవీ వాహనదారులపై కేసులు నమోదయ్యాయి.బ్లడ్ ఆల్కహాల్ కాన్సన్ట్రేషన్ (బిఎసి) ఆధారంగా కేసులను వర్గీకరిస్తే ---255 మంది 36 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 200 ఎం జీ/100 ఎంఎల్ మధ్య, -38 మంది 201 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 300 ఎం జీ/100 ఎంఎల్ మధ్య, -18 మంది 301 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 550 ఎం జీ/100 ఎంఎల్ మధ్య ఆల్కహాల్ సేవించి పట్టుబడ్డారు.వీరందరినీ చట్టపరంగా కోర్టుకు హాజరుపర్చనున్నట్లు సంబంధిత పోలీసులు అధికారులు తెలిపారు.మద్యం సేవించి డ్రైవింగ్ చేయటం తీవ్రమైన నేరమని సైబరాబాద్ పోలీసులు పునరుద్ఘాటించారు. మద్యం మత్తులో వాహనం నడిపి ప్రమాదానికి కారణమైతే, భారతీయ న్యాయ సంహిత --2023లోని సెక్షన్ 105 (కల్పబుల్ హోమిసైడ్ నాట్ అమౌంటింగ్ టు మర్డర్) కింద కేసు నమోదు చేస్తామని తెలిపారు. ఈ నేరానికి గరిష్ట శిక్ష 10 ఏళ్ల జైలు, జరిమానా విధించే అవకాశం ఉంది.గత వారం (03.08.2026 -- 08.08.2026) లో283 డ్రంక్ డ్రైవింగ్ కేసులను కోర్టులు పరిష్కరించాయి.01 మందికి జరిమానా, జైలు శిక్ష, 11 మందికి జరిమానా,సోషల్ సర్వీస్,271 మందికి జరిమానా విధించబడినట్లు ట్రాఫిక్ పోలీస్ అధికారులు తెలిపారు.

# రైతు కుటుంబం నుంచి వచ్చా అందరికీ అందుబాటులో ఉంటా

**మేకగూడ పిఏసిఎస్ చైర్మన్ అంబటి ప్రభాకర్**

**ఎస్ బి పల్లిలో పిఏసిఎస్ చైర్మన్‌కు ఘన సన్మానం**





**కొత్తూరు ఆగస్టు 09 (ప్రజా జ్యోతి)** తనపై నమ్మకంతో మేకగూడ పిఏసిఎస్ చైర్మన్‌గా బాధ్యతలు అప్పగించిన ప్రజాప్రతినిధులకు, పార్టీ ముఖ్య నాయకులకు, సహకరించిన రైతు సోదరులకు ప్రత్యేక ధన్యవాదాలని చైర్మన్ అంబటి ప్రభాకర్ అన్నారు. మేకగూడ పిఏసిఎస్ చైర్మన్‌గా ప్రభుత్వం నియమించిన సందర్భంగా ఎస్ బి పల్లి గ్రామ సర్పంచ్ సుమిత్ర మల్లారెడ్డి ఆధ్వర్యంలో ఆయనకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంబటి ప్రభాకర్ మాట్లాడుతూ.. ఎంత ఎత్తుకు ఎదిగినా కన్నతల్లి లాంటి సొంత ఊరును ఎన్నడూ మరువనని తెలిపారు. అందరికీ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజా సేవలో ముందు వరుసలో ఉంటానని స్పష్టం చేశారు. రైతులకు ఫర్టిలైజర్స్ కొరత రాకుండా ఉండేందుకు ప్రయత్నం చేస్తానని అన్నారు.గతంలో సర్పంచిగా ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారం లేకపోయినా, గ్రామస్తుల పూర్తి సపోర్టుతోనే ఓపికతో పనులు చేసుకుంటూ.. అందరి మద్దతుతోనే ఈ స్థాయిలో ఉన్నానని అన్నారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ ప్రభుత్వం అందించే రుణాలు, విత్తనాలు, ఎరువులు మరియు ఇతర సబ్సిడీ ఫలాలు సకాలంలో అందేలా చూస్తానని తెలిపారు.అంతకుముందు సర్పంచ్ సుమిత్ర మల్లారెడ్డి ఇతర గ్రామ నాయకులు మాట్లాడుతూ.. పిఏసిఎస్ చైర్మన్‌గా తమ గ్రామానికి చెందిన వ్యక్తి ఎన్నికవ్వడం ఎస్ బి పల్లి మొత్తానికి గర్వకారణమని హర్షం వ్యక్తం చేశారు. ఎస్ బి పల్లి వ్యక్తికి ఈ అవకాశం కల్పించిన స్థానిక షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు గ్రామస్థుల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ పదవి రైతులకు సేవ చేయడం కోసం దక్కిన గౌరవమని, సొసైటీ పరిధిలోని రైతులకు ఎలాంటి సమస్యలు రాకుండా చూడాలని కోరారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీలో ఎల్లప్పుడూ తగిన గుర్తింపు, మంచి స్థానం ఉంటాయని అనడానికి అంబటి ప్రభాకర్ నియామకమే నిదర్శనమని అన్నారు.తనను మర్యాదపూర్వకంగా సన్మానించిన సర్పంచ్ సుమిత్ర మల్లారెడ్డికి, గ్రామ ప్రజలకు చైర్మన్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ డైరెక్టర్ ఎమ్మె శ్రీశైలం,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎమ్మె వెంకటయ్య, మల్లారెడ్డి,కృష్ణయ్య,లింగారం సురేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ఎమ్మె బాలరాజ్,వార్డు సభ్యులు,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బోనాలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక

**ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



**ఉప్పల్,ఆగస్టు9,(ప్రజాజ్యోతి):** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హెచ్ బి కాలనీ డివిజన్‌లోని పలు ఆలయాలను సందర్శించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తెలంగాణ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు.బోనాలు కేవలం అమ్మవారికి సమర్పించే నైవేద్యం మాత్రమే కాదని, తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి, భక్తి విశ్వాసాలకు, తరతరాలుగా కొనసాగుతున్న సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పోతరాజుల వీరత్వం, డప్పుల దరువులు, అమ్మవారి ఘటాల ఊరేగింపులు, ఆడపడుచుల భక్తిశ్రద్ధలు తెలంగాణ జీవన సంస్కృతికి సజీవ రూపాలని అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కూడా మన సంస్కృతి, భాష, యాస, పండుగలు ప్రజలను ఏకం చేసిన శక్తిగా నిలిచాయని గుర్తుచేశారు.ఈ సందర్భంగా ఆలయాల వద్ద భక్తులను కలిసి బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణఆడపడుచులందరికీప్రజలందరికీ బోనాల పండుగ ఆరోగ్యం, ఆనందం, ఐశ్వర్యం, సుఖసంతోషాలను అందించాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ లు ప్రభుదాస్ శ్రీనివాస్ రెడ్డి బి ఆర్ యస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నాచారం లో మహంకాళి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్,ఆగస్టు9,(ప్రజాజ్యోతి):** బోనాలను పురస్కరించుకొని నాచారంలో శ్రీ మహంకాళి అమ్మవారికి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి, మెతుకు శ్రీనివాస్ రెడ్డి పట్టు వస్త్రాలను సమర్పించారు. ఆదివారం పరమేశ్వర్ రెడ్డి నాచారంలోని శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయ కమిటీ ఛైర్మన్ మెతుకు శ్రీనివాస్ రెడ్డి తో కలిసి అమ్మవారికి పట్టువస్త్రాలను సమర్పించారు, అనంతరం స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భం గా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు కృపా కటాక్షాలు, ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు.. అనంతరం అర్చకులు ఆలయ కమిటీ సభ్యులు పరమేశ్వర్ రెడ్డి ని శాలువాతో సత్కరించి ఆ అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు, సునీల్ రెడ్డి, టి హెచ్ బాలరాజు, కృష్ణ యాదవ్, తన్నీరు రాకేష్, నర్సింగ్ రావు, ఉమ, డివిజన్ అధ్యక్షులు నూతలకంటి రాజు, సీనియర్ నాయకులు కృష్ణ రెడ్డి రామ్ రెడ్డి,మామిడాల రాజ్ రెడ్డి,రమేష్ గౌడ్, హెచ్ ఆర్ మోహన్, శ్రీకాంత్ గౌడ్, బండారి రఘు, సంతోష్ రెడ్డి, చందు నాయక్, పూర్ణిమ, నందులాల్, షహీన్, నజ్మా, కలావతి, విజయ, జూపల్లి రాజేష్, బొల్లం నరేష్, బద్రయ్య, అశ్వత్థామ రెడ్డి, భావన గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, కొత్త వెంకటేష్ గౌడ్, బాలు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# బోనాల పండుగ ఉత్సవములో పాల్గొన్న కొమిరిశెట్టి సాయిబాబా





**శేరిలింగంపల్లి, ఆగస్టు 09 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం,నల్లగండ్ల డివిజన్, గోపన్‌పల్లి లోని ఈదమ్మ ఆలయం లో బోనాల పండుగ సందర్భంగా శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు,గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి బోనం సమర్పించి, తెలంగాణ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని,పంటలు బాగా పండాలని,రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో రాగం జంగయ్య యాదవ్, హరిశంకర్, నరసింహ,రాము, రాజు,రమేష్, నరేష్, శ్రీకాంత్‌లి తో పాటు స్థానిక బిఆర్‌ఎస్ నాయకులు, మహిళలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తి శ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకున్నారు.

# రీజెన్సీ కాలేజీలో రెగ్మేట్స్--2026 విద్యార్థుల ఫ్రెషర్స్ డే వేడుకలు



Mahesh Satish, 2nd year BHMCT performing bottle flairing at the Regency College of Culinary Arts & Hotel Management, Freshers' Party of the BHMCT and BCTCA Batches of 2026–2029, as well as Diploma in Food Production, held today, at VARA Convention Hall, Ibrahimpatnam.



**శేరిలింగంపల్లి, ఆగస్టు 09 (ప్రజాజ్యోతి):** రీజెన్సీ కాలేజ్ ఆఫ్ క్యులినరీ ఆర్ట్స్ అండ్ హోటల్ మేనేజ్మెంట్' ఆధ్వర్యంలో బీహెచ్ఎంసీటీ, బీసీటీసీఏ ఙ డిప్లొమా ఇన్ ఫుడ్ ప్రొడక్షన్ విద్యార్థులకు ఆహ్వానం పలుకుతూ 'రెగ్మేట్స్--2026' ఫ్రెషర్స్ డే వేడుకలను ఇబ్రహీంపట్నంలోని వరా కన్వెన్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. కొత్త ముఖాలు,కొత్త కలలు కొత్త ఆరంభాలు అనే ఇతివృత్తంతో సాగిన ఈ కార్యక్రమంలో సీనియర్లు,జూనియర్ల సాంస్కృతిక ప్రదర్శనలు, ర్యాంప్ వాక్లు ఎంతగానో ఆకట్టుకున్నాయి. సీనియర్లు,జూనియర్లను ఒకే వేదికపైకి తెచ్చి వారి మధ్య ఆరోగ్యకరమైన పరిచయాన్ని పెంపొందించడం ద్వారా ఫ్రెషర్స్ డే ఒక కొత్త ప్రయాణానికి పునాది వేసింది.సీనియర్లు మా హృదయపూర్వక స్వాగతం అని పలుకుతూ కొత్త విద్యార్థులకు ఆత్మీయ స్వాగతం పలికారు. సీనియర్లు చూపిన ఈ ఆప్యాయత,ఆత్మీయతకు జూనియర్లు ఎంతో ముగ్ధులయ్యారు.ఇది వారిని మొదటి రోజు నుంచే ఎంతో సౌకర్యవంతంగా, ప్రత్యేకంగా భావించేలా చేసింది.ఈ వేడుకల ఉత్సాహానికి అనుగుణంగా సీనియర్లు, జూనియర్లు స్మార్ట్ క్యాజువల్ దుస్తుల్లో సందడి చేశారు.ఆయుష్,నిర్మిత,రోషిణి,సయ్యద్ ఆతిఫ్ అలీలు యాంకరింగ్ ఆకట్టుకుంది. సమయానుకూల హాస్య సంభాషణలతో ఎంతో ఆసక్తికరంగా నడిపించారు.సీనియర్లు చేసిన నృత్య ప్రదర్శనలు అందరినీ అలరించాయి. కొందరు విద్యార్థులు ఆలపించిన పాటలు శ్రోతలను ఆకట్టుకున్నాయి.విద్యార్థులు తమ నైపుణ్యాలను, సృజనాత్మకతను వేదికపై ప్రదర్శించారు.వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించారు.అల్పాహారం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ వేడుకలు ప్రతి ఒక్కరికి గుర్తుండిపోయేలా చేశాయి.నీలం,తెలుపు రంగుల బెలూన్లతో ప్రాంగణాన్ని ఎంతో శోభాయమానంగా అలంకరించారు.ఈ వేడుకలో ప్రత్యేకంగా నిలిచింది ఫొటో బూత్,అక్కడ విద్యార్థులు తమ స్నేహితులు,అధ్యాపకులతో కలిసి ఉత్సాహంగా ఫొటోలు దిగారు.ధృవ్ శర్మ (5వ సెమిస్టర్ బీహెచ్ఎంసీటీ), మహేష్ సతీష్ (3వ సెమిస్టర్ బీహెచ్ఎంసీటీ) ప్రదర్శించిన 'బాటిల్ ఫ్లేరింగ్' ప్రదర్శన ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది.నోరూరించే విదేశీ,త్రీ-కోర్స్ భోజనం ఈ వేడుకలకు మరింత శోభను చేకూర్చింది. విద్యార్థులు,అధ్యాపకులు ఈ రుచికరమైన మధ్యాహ్న భోజనాన్ని ఆస్వాదించారు.ర్యాంప్ వాక్ ఈ ఈవెంట్లోనే అతిపెద్ద ఆకర్షణగా నిలిచింది.ర్యాంప్ వాక్,పరిచయ రౌండ్, ప్రశ్నోత్తరాల రౌండ్ అనే మూడు ఆసక్తికరమైన రౌండ్లలో ఈ పోటీని నిర్వహించారు.సుమారు 150 మంది విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పీ రమేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ... విద్యార్థులు కష్టాలను తట్టుకునే మనస్తత్వాన్ని అలవాటు చేసుకోవాలన్నారు.విద్యార్థులు తమ లక్ష్యాలను సాధించడంలో నిబద్ధత,ఏకాగ్రత, కష్టపడే తత్వం,ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలన్నారు.అంతర్గత నైపుణ్యాలు, సామర్థ్యాలను పెంచుకుంటూ ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.ప్రపంచం డిజిటల్ మయం అవుతుందన్నారు.ఈ నేపథ్యంలో హాస్పిటాలిటీ రంగంలో వస్తున్న ట్రెండ్స్, టెక్నాలజీకి అనుగుణంగా నైపుణ్యాలు పెంచుకోవాలన్నారు.

# తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బోనాల ఉత్సవాలు

**అమ్మవారి కృపా కటాక్షాలు ప్రజలందరికీ సంపూర్ణంగా ఉండాలి**

**అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పిస్తూ నిర్వహించుకునే వేడుక బోనాల పండుగ**

**గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ శ్రీ గంగాధర్ రెడ్డి**





**శేరిలింగంపల్లి,ఆగస్టు 09 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపనపల్లి,ఎన్టీఆర్ నగర్,రాయదుర్గం గ్రామాల్లో ఆషాఢ బోనాల పండుగను పురస్కరించుకొని నిర్వహించిన ప్రత్యేక పూజలు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ వి. గంగాధర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి కి ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బోనాల ఉత్సవాల సందర్భంగా ప్రతి ఒక్కరికి అమ్మ వారి ఆశీస్సులు ఉండాలని కోరుకుంటూ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియచేశారు.ఆషాఢ, శ్రావణ మాసాల్లో బోనాల పండుగను తెలంగాణ ప్రజలు ఎంతో భక్తితో నిర్వహిస్తారని తెలిపారు.మన సంస్కృతి, సంప్రదాయాలకు బోనాల పండుగ ఒక ప్రతీక అన్ని అన్నారు.అమ్మవారికి నైవేద్యం సమర్పించి చీడ పీడల నుంచి మమ్మల్ని కాపాడు తల్లి అంటూ భక్తులు గ్రామ దేవతను మొక్కుకుంటూ ఘనంగా నిర్వహించే వేడుక బోనాలు అని అన్నారు. అమ్మవారి దీవెనల కోసం బోనమెత్తే ప్రతి ఆడబిడ్డ హిందూ సంస్కృతికి నిజమైన వారసురాలు అన్నారు.ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని సీనియర్ నాయకులు,కాలనీ అసోసియేషన్ సభ్యులు,కాలనీ అధ్యక్షులు,బీజేపీ పార్టీ నాయకులు దేవాలయ కమిటీ సభ్యులు ,భక్తులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆర్థిక కారణాలతో ఉద్యోగావకాశాలు కోల్పోవద్దు...

**ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**

**ఎంఆర్ఆర్ ఫౌండేషన్, మల్ రెడ్డి యువశక్తి నేతృత్వంలో ఉచితశిక్షణ...**

**పోలీస్ ఉద్యోగార్థుల నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభించిన ఎమ్మెల్యే...**

**నియోజకవర్గంలోని యువతను ఉన్నతస్థాయిలో నిలబెట్టే సంకల్పం....**

**జీవితంలో ఎదిగేందుకు వేసే ప్రతీ అడుగులో అండగా ఉంటాం...**

**ఆదర్శంగా నిలిచేలా ఎదగాలని మల్ రెడ్డి రంగారెడ్డి పిలుపు...**

**పోలీస్ నోటిఫికేషన్ల విషయమై సీఎంతో మాట్లాడతానని హామీ...**

**అభ్యర్థుల నుంచి తొలిరోజు విశేష స్పందన...**

**గెలుపే లక్ష్యంగా ముందడుగు వేయాలని అభిషేక్**








**ఇబ్రహీంపట్నం ఆగస్టు 9 ప్రజా జ్యోతి:** నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా నిలబెట్టడమే కాకుండా... ఇక్కడి యువతను ఉన్నత స్థాయికి చేర్చటం కూడా తన సంకల్పమని ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి తెలిపారు. జీవితంలో ఎదుగుదలకు వేసే ప్రతీ అడుగులో తమ సహకారం ఉంటుందని యువతకు ఆయన హామీ ఇచ్చారు. మల్ రెడ్డి యవశక్తి, ఎంఆర్ఆర్ ఫౌండేషన్ నేతృత్వంలో మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి సారథ్యంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి చెందిన పోలీస్ ఉద్యోగాల అభ్యర్థులకు ఉచిత శిక్షణ దృష్ట్యా ఆదివారం దరఖాస్తుల స్వీకరణ ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. భవిష్యత్ మొత్తం యువత చేతుల్లోనే ఉందని... వారు సరైన మార్గంలో వెళ్తేనే దేశం అన్ని విధాలుగా అభివృద్ధి సాధిస్తుందని మల్ రెడ్డి రంగారెడ్డి చెప్పారు. ఇందులో భాగంగానే ఇక్కడి యువతకు విద్య, ఉద్యోగ, ఉపాధి కల్పనపై దృష్టి సారించినట్లు తెలిపారు. అభిషేక్ నేతృత్వంలో చేపట్టిన ఈ శిక్షణ కార్యక్రమాన్ని పోలీస్ ఉద్యోగ అభ్యర్థులంతా వినియోగించుకోవాలని సూచించారు. మన జిల్లాకు పోస్టులు లేవని ఆందోళన చెందుతున్నారని, కొన్ని కారణాలతోనే ఇక్కడ ప్రక్రియ ఆగినట్లు సమాచారం ఉందన్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి, వీలైనంత త్వరగా నోటిఫికేషన్ వచ్చేలా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అప్పటి వరకు సమయం వృథా చేసుకోకుండా చదువులపై దృష్టి సారించాలని సూచించారు. రేపటి జీవితానికి బలమైన పునాది వేసేలా మా ప్రయత్నం: అభిషేక్...జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు యువత చేస్తున్న ప్రయత్నాలకు తమ సహకారం ఎప్పటికీ ఉంటుందని మల్ రెడ్డి యువశక్తి సారథి మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి తెలిపారు. సివిల్స్ స్థాయిలో రాష్ట్ర పోలీస్ ఉద్యోగాలకు పోటీ, సిలబస్ ఉన్న తరుణంలో ఎక్కడా నిర్లక్ష్యం చేయకుండా ప్రిపరేషన్ పైనే దృష్టి సారించాలని చెప్పారు. ఇందుకు నిపుణుల పర్యవేక్షణలో అన్ని ఏర్పాట్లు తాము చేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ రాజు, సీఐ మహేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ గురునాథ్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ పాండురంగారెడ్డి, నాయకులు మహిపాల్, పాండురంగారెడ్డి, ఈసీ శేఖర్ గౌడ్, ముత్యాల రాజశేఖర్ రావు, మంకాల దాసు, కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, రమాకాంత్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ నాయకురాలు జయమ్మ, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మెన్ భాస్కరాచారి, ఇబ్రహీంపట్నం మున్సిపల్ కౌన్సిలర్లు, పలు గ్రామాల సర్పంచులు వార్డు సభ్యులు, పార్టీ మున్సిపల్ అధ్యక్షులు మహమ్మద్ గౌస్, ఫిజిక్స్ ఫ్యాకల్టీ రమేశ్ తో పాటు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, ఎస్ఐ కానిస్టేబుల్ అభ్యర్థులు పాల్గొన్నారు.

# బోనాల పండుగ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన వి జగదీశ్వర్ గౌడ్





**శేరిలింగంపల్లి,ఆగస్టు 09 (ప్రజాజ్యోతి):** అమ్మవారికి భక్తిశ్రద్ధలతో బోనం సమర్పించి, కుటుంబ సభ్యులతో పాటు సమాజం మొత్తం సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో,సిరిసంపదలతో వర్ధిల్లాలని కోరుకోవడం ఈ పండుగ ప్రత్యేకత,బోనాల సందర్భంగా మహిళలు సంప్రదాయ దుస్తుల్లో అమ్మవారికి బోనాలు సమర్పించడం,పోతరాజుల నృత్యాలు,డప్పుల మోతలు,భక్తుల సందడి తెలంగాణ సంస్కృతికి ప్రత్యేకమైన అందాన్ని తీసుకువస్తాయని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర బోనాల పండుగ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని అనేక దేవాలయల్లో ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు అమ్మవారికి స్థానిక ప్రజలు,నియోజకవర్గం నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు..

# మక్తగూడలో జిగేల్ జిగేల్

**సొంత నిధులతో ఐమాక్స్ లైట్స్ ప్రారంభించిన మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి**

**మండలంలోని పలు గ్రామాలకు ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేస్తా**





**కొత్తూర్ ఆగస్టు 09 (ప్రజా జ్యోతి)** కొత్తూరు మండలంలోని మక్తగూడ గ్రామంలో ఏర్పాటుచేసిన ఐమాక్స్ లైట్స్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మక్తగూడ గ్రామంలో ప్రజలకు రాత్రి సమయాల్లో సురక్షితంగా రాకపోకలు సాగించాలని ఉద్దేశంతోనే ఈ ఐమాక్స్ లైటింగ్ ను ఏర్పాటు చేసినట్లు మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. గ్రామంలో నూతన ఐమాక్స్లైట్లతో జిగేల్ జిగేల్ మనిపించింది.అలాగే కొత్తూరు మండలంలోని పలు గ్రామాలకు సొంత నిధులతో ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు బోకుల శ్రీరాములు,చిట్టెడి నరసింహారెడ్డి,మీనాక్షి దశరత్ నాయక్,మాజీ సర్పంచులు కట్న రాజు,రవి నాయక్, ఉప సర్పంచ్ రాములు గౌడ్,శంకర్ నాయక్,వార్డ్ సభ్యులు బోకుల రాజు,కాట్నా శివ,దయ్యాల శ్రీను,కాట్నా శ్రీను,చందర్ నాయక్,రాందాస్ నాయక్,శ్రీశైలం,శేఖర్, దయ్యాల పాండు,గోపాల్ నాయక్,సతీష్,శ్రీను, రాజు దయ్యాల మల్లేష్,సుధాకర్, శేఖర్ గౌడ్,రమేష్,వడ్డె రాజు, మల్లేష్,శ్రీను,మోహన్ నాయక్, జయేందర్ రెడ్డి,పాపిరెడ్డి, మురళీధర్ రెడ్డి,దయానంద రెడ్డి,చిర్ర రాజు,అంగోత్ నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అబ్దుల్లాపూర్‌మెట్ సర్పంచ్ విజయ శ్రీశైలం గౌడ్ జన్మదిన వేడుకలు




అబ్దుల్లాపూర్‌మెట్ సర్పంచ్ మందుగుల విజయ శ్రీశైలం గౌడ్ జన్మదిన వేడుకలు ఆదివారం అబ్దుల్లాపూర్ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజలు, యువత, అభిమానులు ఉత్సాహంగా పాల్గొని సర్పంచ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా గ్రామస్తులు, యువత సర్పంచ్ విజయ శ్రీశైలం గౌడ్‌ను శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. సర్పంచ్‌కు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షిస్తూ పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.గ్రామాభివృద్ధిలో సర్పంచ్ విజయ శ్రీశైలం గౌడ్ మరింత ముందుకు సాగాలని, ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు.ఈ వేడుకల్లో గ్రామ ప్రజలు, యువత,అభిమానులు, శ్రేయోభిలాషులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# అమ్మ దయ ప్రజలందరిపై ఉండాలి

**మక్తగూడ సర్పంచ్ బోకుల శ్రీరాములు**

**మక్తగూడలో ఘనంగా పోచమ్మ మైసమ్మ బోనాలు**



**కొత్తూరు ఆగస్టు 09 (ప్రజా జ్యోతి)** అమ్మవారి ఆశీస్సులు,దయ ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని,అందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని మక్తగూడ సర్పంచ్ బోకుల శ్రీరాములు ఆకాంక్షించారు. ఆదివారం కొత్తూరు మండలంలోని మక్తగూడ గ్రామంలో ఆషాఢ మాస బోనాల ఉత్సవాలలో భాగంగా సర్పంచ్ బోకుల శ్రీరాములు ఆధ్వర్యంలో పోచమ్మ,మైసమ్మ బోనాలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి పరిసర ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు అమ్మవారికి ప్రత్యేక మొక్కుబడులు చెల్లించుకుని, తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాములు గౌడ్,మాజీ సర్పంచ్ కాట్నా రాజు,గ్రామ కమిటీ అధ్యక్షుడు దయ్యాల మల్లేష్, వార్డు సభ్యులు బోకుల రాజు, దయ్యాల శ్రీను,కాట్న యశోద, కాసారం శ్రీను,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పోచమ్మ తల్లి బోనాల్లో పాల్గొన్న సాయిపేట శ్రీనివాస్



**మేడ్చల్, ఆగస్టు 9 (ప్రజాజ్యోతి):** 29వ డివిజన్ పరిధిలోని ఎస్సీ కాలనీలో పోచమ్మ తల్లి బోనాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ 29వ డివిజన్ మాజీ అధ్యక్షుడు సాయిపేట శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఆయనను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు బాగా పండాలని, ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, స్థిర సంపదలు ఉండాలని ఆకాంక్షించారు. డివిజన్ ప్రజలందరిపై పోచమ్మ తల్లి ఆశీస్సులు ఉండాలని, ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ నిర్వాహకులు, స్థానికులు పాల్గొన్నారు.

# డప్పు మోగింది.. ఊరు ఊగింది!

కే.ఎన్.ఆర్ గ్రూప్ ఆధ్వర్యంలో ఘనంగా బోనాల వేడుకలు..

సరికొత్త డప్పుల విన్యాసాలతో ఊరంతా ఉత్సాహం

కొత్త కుండల్లో బోనాలు.. సాంప్రదాయ వస్త్రధారణలో మహిళల సందడి?

అమ్మవారికి నైవేద్యాలు సమర్పించిన మహిళలు..

గ్రామ సుఖసంతోషాల కోసం ప్రత్యేక పూజలు





**మొయినాబాద్ : ఆగస్టు 09( ప్రజా జ్యోతి)** మొయినాబాద్ :మండలంలోని కేతిరెడ్డిపల్లి గ్రామంలో కే.ఎన్.ఆర్ గ్రూప్ ఆధ్వర్యంలో బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, మహిళలు కుటుంబ సమేతంగా పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించారు. మహిళలు కొత్త కుండల్లో బోనాలను తయారు చేసి, పసుపు, కుంకుమ, వేపాకులతో అలంకరించి సాంప్రదాయ వస్త్రధారణలో అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. బోనాల వేడుకల్లో సరికొత్త డప్పులతో కళాకారులు చేసిన వినూత్న విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. డప్పుల దరువులకు అనుగుణంగా కళాకారులు ప్రదర్శించిన విన్యాసాలను చూసేందుకు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఉత్సాహంగా తిలకించారు. డప్పుల మోతతో కేతిరెడ్డిపల్లి వీధులు మార్మోగగా, యువత, మహిళలు, చిన్నారులు కేరింతలతో వేడుకల్లో సందడి చేశారు.
అమ్మవారి వేషధారణలో కళాకారులు చేసిన ప్రదర్శనలు, శివసత్తుల పూనకాలు, సంప్రదాయ విన్యాసాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. దీంతో గ్రామమంతా భక్తి, ఆనందోత్సాహాలతో ప్రత్యేక పండుగ శోభను సంతరించుకుంది. అనంతరం మహిళలు అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, గ్రామంలో శాంతి, సౌభాగ్యం వెల్లివిరియాలని అమ్మవారిని ప్రార్థించారు. కే.ఎన్.ఆర్ గ్రూప్ ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల వేడుకలు భక్తి, సంప్రదాయం, సాంస్కృతిక సందడితో ఘనంగా సాగాయి. కార్యక్రమంలో గ్రామస్తులు, మహిళలు, యువత, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు,

# తలకొండపల్లిలో ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలు



**తలకొండపల్లి,ఆగస్టు 09 (ప్రజాజ్యోతి):** దేశానికి యువతే భావిభారత నిర్మాతలని,యువత శక్తిని దేశ అభివృద్ధికి వినియోగించాల్సిన అవసరం ఉందని తలకొండపల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇంద్రకంటి శివకుమార్ గౌడ్ అన్నారు.రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రంలో ఆదివారం యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇంద్రకంటి శివకుమార్ గౌడ్ ఆధ్వర్యంలో తలకొండపల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణ వద్ద కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు.అనంతరం కేక్ కటింగ్ చేసి సంబరాలు జరుపుకున్నారు.కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ స్థాపించి 65 ఏళ్లు పూర్తయిన సందర్భంగా యువత రాజకీయాల్లో చురుగ్గా పాల్గొనాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ పార్టీ విలువలను,రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడేందుకు యువత ముందుండాలని,ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డేవిడ్,మాజీ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జనార్ధన్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు మహేందర్,గణేష్,గట్టుప్పలపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రశాంత్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రకాష్ గౌడ్,నవీన్ గౌడ్,రాంపూర్ గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటేష్,శివ,సురేష్,గణేష్,పురుషోత్తం,సుదర్శన్,సురేష్,ఆంజనేయులు, కుమార్,జగదీష్,మహేష్,సాయి తేజ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాలు

పర్వదినం సందర్భంగా ప్రజలందరికి బోనాల పర్వదిన శుభాకాంక్షలు

బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో అంగరంగా వైభవంగా ఘనంగా నిర్వహించుకుందాం

అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన పిఏసి చైర్మన్ ఆరెక పూడిగాంధీ





**శేరిలింగంపల్లి,ఆగస్టు 09 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర సంస్కృతి ,సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పర్వదినం సందర్భంగా శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని తారా నగర్ లో గల శ్రీ తుల్జాభవాని అమ్మవారి దేవాలయంలో జరిగిన బోనాల ఉత్సవాలలో ఈవో సత్య చంద్రారెడ్డి,ఆలయ చైర్మన్ బికె రాజశేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని అమ్మవారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేసిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీక అయిన ఆషాఢ మాస బోనాల పర్వదినం సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ సమస్త ప్రజలకు, ప్రజాప్రతినిధులకు,తాజా మాజీ కార్పొరేటర్లకు , నాయకులకు, కార్యకర్తలు,పాత్రికేయ మిత్రులకు, మహిళ సోదరీమణులకు, అభిమానులకు, శ్రేయబిలాషులకు బోనాల పర్వదినం శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను అని,అమ్మ వారి కృప ప్రజలందరి పై ఉంటుంది అని, అమ్మవారి ఆశీస్సులు శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలందరి పై ఉండాలని అమ్మవారిని కోరుకున్నాను అని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.తెలంగాణ ఆత్మగౌరవానికి, సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలిచే ఆషాఢ మాస బోనాల మహోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల ఏర్పాట్లు చేసుకోవడానికి నిధులు మంజూరి చేయడం చాలా సంతోషకరమైన విషయం అని పిఏసి చైర్మన్ గాంధీ అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని మతాలను సమానంగా చూస్తున్నారు అని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్ద మనస్సు తో ఈ ఏడాది బోనాల ఉత్సవాల కోసం రూ.20 కోట్ల నిధులు మంజూరి చేయడం జరిగినది అని,మన శేరిలింగంపల్లి నియోజకవర్గంలో గల 92 దేవాలయాలకు గాను రూ. 30,71,000/- రూపాయలు మంజూరి అయినవి అని, ఆలయాల్లో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేయడం జరుగుతుంది అని,పారిశుద్ధ్యం, తాగునీరు, విద్యుత్, భద్రత,ట్రాఫిక్ నియంత్రణ, వైద్య సదుపాయాలు వంటి అన్ని ఏర్పాట్లను సమన్వయంతో అమలు చేయడం జరుగుతుంది అని, మన సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా నిలుస్తుంది. ప్రతి భక్తుడు అమ్మవారి ఆశీస్సులతో ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో బోనాల ఉత్సవాలను జరుపుకునేలా అన్ని రకాల ఏర్పాట్లు చేయడం జరిగినది అని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకున్నామని,అధికారులు అన్ని రకాల ఏర్పాట్లు చేయడం జరిగినది అని, ప్రశాంత వాతావరణంలో బోనాలు నిర్వహించుకోవడానికి అన్ని రకాల ఏర్పాట్లు చేయడం జరిగినది అని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, భక్తులు,కాలనీ వాసులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి ఆశీస్సులతో ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో ఉండాలి

రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

మైలార్దేవుపల్లి,కాటేదాన్, శంషాబాద్ లో ఘనంగా బోనాల వేడుకలు

పలు ఆలయాలలో అమ్మవార్లను దర్శించుకున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్, ఆగస్టు 09 (ప్రజా జ్యోతి)** అమ్మవారి ఆశీస్సులతో ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో ఉండాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు.
తెలంగాణ రాష్ట్ర విశిష్ట పండుగ అయిన ఆషాడ బోనాల సందర్భంగా రాజేంద్రనగర్ నియోజకవర్గం, మైలర్ దేవ్ పల్లి డివిజన్ లోని, కాటేదాన్, బుద్వేలు, మదుబన్ కాలనీ, పద్మశాలిపురం,శంషాబాద్ మండలంలో పరిధిలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ పవిత్ర దినాన్ని పురస్కరించుకుని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆదివారం పలు అమ్మవారి దేవాలయాలను సందర్శించారు. వివిధ దేవాలయాలకు విచ్చేసిన ఆయన, అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తన మొక్కులు చెల్లించుకున్నారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. తెలంగాణ ప్రజలకు బోనాల పండుగ ని అతిపెద్ద పండుగ అన్నారు. ఉదయాన్నే మహిళలు ఎంతో పవిత్రంగా బోనాన్ని పూజించే అమ్మవారికి సమన్పించి మొక్కలు తీర్చుకోవడం ఆనవాయితీగా వస్తుంది అన్నారు. ఇలాంటి బోనాల పండుగలో పాల్గొని అమ్మవారిని దర్శించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు మరియు పెద్ద ఎత్తున భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అర్చన కాలనీలో ఘనంగా ఆషాఢమాస బోనాలు



**మేడ్చల్ ఆగస్టు 9 (ప్రజాజ్యోతి):** ఆషాఢ బోనాల సందర్భంగా మేడ్చల్ సర్కిల్ పరిధిలోని కిష్టాపూర్ – పూడూరు డివిజన్‌లో గల కిష్టాపూర్ అర్చన కాలనీలో ఆదివారం నల్లపోచమ్మ అమ్మవారికి భక్తిశ్రద్ధలతో బోనాలను సమర్పించారు. ఉదయం ఘటమును ఊరేగింపుగా తీసుకొని వచ్చి అమ్మవారికి సమర్పించడం జరిగింది. అనంతరం కాలనీ మహిళలు సంప్రదాయ దుస్తుల్లో బోనాలను అలంకరించి, నల్లపోచమ్మ అమ్మవారికి సమర్పించారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాలు భక్తులతో సందడిగా మారాయి. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని భక్తులు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, మహిళలు, యువత, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు బోనాల పండుగ ప్రతీక

తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

మణికొండ లోని వెంకటేశ్వర కాలనీలో బోనాల ఉత్సవాలలో పాల్గొన్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



**రాజేంద్రనగర్, ఆగస్టు 09 (ప్రజా జ్యోతి)** తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు బోనాల పండుగ ప్రతీక అని తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం మణికొండలోని నెక్నంపూర్ డివిజన్ వెంకటేశ్వర కాలనీలోని మైసమ్మ గుడి వద్ద బోనాల సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు ఆశీర్వచనం అందజేశారు.
ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రం సుభిక్షంగా ఉండేలా అమ్మవారికి ప్రార్థనలు చేసినట్లు తెలియజేశారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రతిఒక్కరూ సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపల్ మాజీ చైర్మన్ కస్తూరి నరేందర్, కాంగ్రెస్ పార్టీ నేక్నంపూర్ డివిజన్ అధ్యక్షుడు జితేందర్, నాయకులు కిరణ్ కుమార్, లక్ష్మీనారాయణ, పురుషోత్తం, అహ్మద్ షా ఖాన్, రాజు, రవికాంత్, నరేందర్, శ్రీనివాస్, వేణు రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# రాయపోల్ బోనాల వేడుకల్లో పాల్గొన్న మల్ రెడ్డి రంగారెడ్డి...

మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా పేర్కొన్న ఎమ్మెల్యే...

గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవం...





**ఇబ్రహీంపట్నం ఆగస్టు 9 ప్రజా జ్యోతి:** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బోనాల పండుగ ప్రతీకగా నిలుస్తుందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. ఆదివారం ఇబ్రహీంపట్నం మండలం రాయపోల్ గ్రామంలో జరిగిన మహంకాళీ బోనాల వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. శివసత్తుల పూనకాలు, పోతురాజుల విన్యాసాలతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనగా... ఎమ్మెల్యే రాకతో సందడిగా మారింది. ఈ సందర్భంగా గ్రామస్థులు మల్ రెడ్డి రంగారెడ్డికి ఘనస్వాగతం పలికారు. బీరప్ప స్వామి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆయన ఆశీస్సులు తీసుకున్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. గ్రామస్తులు బోనాల వేడుకకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం....రాయపోల్ గ్రామంలో ఎంజీఎన్ఆర్ఈజీఎస్ కు చెందిన రూ.20లక్షల నిధులతో నిర్మించతలపెట్టిన సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే మల్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అలాగే, హెచ్ఎండీఏ నిధులు రూ.50లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రారంభించారు. పర్యటనలో భాగంగా ఇందిరమ్మ ఇల్లును ఎమ్మెల్యే ప్రారంభించారు. నియోజకవర్గంలోని ప్రతీ గ్రామం అభివృద్ధిలో పోటీపడేలా నిధుల కేటాయింపు చేస్తున్నట్లు మల్ రెడ్డి రంగారెడ్డి చెప్పారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, ఏఎంసి వైస్ చైర్మన్, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సాయిబాబా కాలనీలో వైభవంగా బోనాల పండుగ

**షాద్ నగర్,ఆగస్ట్ 09(ప్రజాజ్యోతి):** షాద్ నగర్ మున్సిపాలిటీ 6వ వార్డు పరిధిలోని సాయిబాబా కాలనీలో ఆదివారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు జె. శ్రీనివాసులు, కార్యదర్శి కిరణ్‌కుమార్, కోశాధికారి రాజేశ్వర్ ఆధ్వర్యంలో పోచమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బసవేశ్వర్ హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు.



సాయంత్రం కాలనీలో బోనాల ఊరేగింపు ఉత్సాహంగా సాగింది. మహిళలు బోనాలతో తరలిరాగా, పోతురాజుల నృత్యాలు, డప్పుల మోతలు, ఆటపాటలతో కాలనీ పండుగ శోభను సంతరించుకుంది. కాలనీ పెద్దలు, యువకులు, మహిళలు ఉత్సాహంగా పాల్గొని నృత్యాలు చేస్తూ బోనాలను ఆలయానికి తీసుకెళ్లారు. అనంతరం బోనాలను పోచమ్మ తల్లికి సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నల్లమోని శ్రీధర్ ముదిరాజ్, కౌన్సిలర్లు, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, కాలనీ అభివృద్ధి కమిటీ సభ్యులు, కాలనీ పెద్దలు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ జన్మదిన వేడుకలు

**భారీగా తరలివచ్చిన అభిమానులు**

**శేరిలింగంపల్లి,ఆగస్టు 09 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. పీఏసీ చైర్మన్,శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరెకపూడి గాంధీ శాలువా కప్పి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు.కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ కార్యకర్తలు,అభిమానులు జన్మదినం ను పురస్కరించుకొని బోనాల పండుగ సందర్భంగా పలు ఆలయాల వద్ద భక్తులకు పళ్ళు, ఆహారాన్ని అందజేశారు.తారానగర్ శ్రీశ్రీశ్రీ తుల్జాభవాని అమ్మవారి ఆలయంలో బోనాల పండుగను పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు అందుకున్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.తారానగర్ వాసులు,గోపినగర్, నెహ్రూనగర్ తదితరులు కాలనీ వాసులు జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు.అనంతరం ఎంఐజి ఎల్లమ్మ ఆలయంలో మాజీ స్టేట్ సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్ పర్సన్ రాగం సుజాత యాదవ్ సహకారంతో ఎంతో



వైభవోపేతంగా అలంకరించిన ఎల్లమ్మ ఆలయంలో కార్పొరేటర్ ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. రాజీవ్ గృహకల్పలో కాలనీవాసుల ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్ఛనాలతో పూర్ణకుంభంతో,సన్నాయి మేళాలతో భాణాసంచాలు పేలుస్తూ... కార్పొరేటర్ కి ఘనంగా స్వాగతం పలికారు.ఏర్పాటు చేసిన బర్డే కేకు ను కట్ చేయించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం ఆర్జికే ఆలయంలో అమ్మవారి ఆశీస్సులను అందుకున్నారు.ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కార్పొరేటర్ ని కలిసి పూలమాలలు, శాలువాలతో సన్మానించి బర్డే కేక్ కట్ చేయించి జన్మదిన శు



భాకాంక్షలు తెలిపారు. కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతికి ప్రతీక అయిన బోనాల పండుగను ప్రతి ఒక్కరూ భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలి.అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నాను. మన డివిజన్‌లో బోనాల వేడుకలు ఎటువంటి ఇబ్బంది లేకుండా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని అన్నారు. కార్పొరేటర్ అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ.. ప్రజాసేవయే తన లక్ష్యమని, ప్రజల ఆశీస్సులతో డివిజన్ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని అన్నారు.

# శ్రీ మహంకాళి అమ్మవారి బోనాల వేడుకల్లో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి,కంది శ్రవణ్ రెడ్డి,

**ముఖ్య అతిథిగా విచ్చేసిన ఉప్పల్ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి,**

**అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన డివిజన్ ప్రెసిడెంట్ కంది శ్రవణ్ కుమార్ రెడ్డి.**

**డప్పు చప్పుళ్ల మధ్య ఊరేగింపుగా వచ్చి బోనాలు సమర్పించిన భక్తులు**

**ఉప్పల్,ఆగస్టు9,(ప్రజాజ్యోతి):** శ్రీ శ్రీ శ్రీ లాల్ దర్వాజ మహంకాళి అమ్మవారి బోనాల సందర్భంగా ఉత్సవ కమిటీ ఆహ్వానం మేరకు స్ట్రీట్ నంబర్ 1లోని శ్రీ మహంకాళి రామాలయంలో జరిగిన ఉత్సవాలకు ముఖ్య అతిథిగా ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి , హబ్సీగూడ డివిజన్ ప్రెసిడెంట్ కంది శ్రవణ్ కుమార్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. డప్పు చప్పుళ్ల మధ్య ఊరేగింపుగా వచ్చి భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించారు. అనంతరం, పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ భక్తులందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.



తెలంగాణ సంస్కృతి సంప్రదాయాల ప్రతీక బోనాల పండుగని పేర్కొన్నారు. బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకునేందుకు సీఎం రేవంత్ రెడ్డి సారథ్యం లోని కాంగ్రెస్ ప్రభుత్వం భారీ ఎత్తున నిధులు కేటాయించిందని తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గం లోని 190 ఆలయాలకు రూ.56,17,500 రూపాయల నిధులను కేటాయించిందని గుర్తు చేశారు. ఈ వేడుకల్లో రామాలయం మాజీ డివిజన్



ప్రెసిడెంట్ గన్నారం విజయ్ కుమార్, జనరల్ సెక్రటరీ ధర్మా నాయక్, రామాలయం చైర్మన్ చింతల బాబురావు, రామాలయం ధర్మ కర్తలు ధర్మ రాజు, విపిన్ అగర్వాల్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాసు నాయక్, కాంగ్రెస్ నాయకులు గుండు రాజన్న, లక్ష్మీ నారాయణ, సాయి కిరణ్, సుమన్ నాయక్, శివ, అనిల్ మామిడాల, వినోద్ నాయక్, మేకల శివ, పవన్, సందీప్, చింటూ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా బోనాలు

**ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి**

**పెంజర్ల గ్రామంలో మహంకాలమ్మ,బీరప్ప స్వామి బోనాల ఉత్సవాలు**

**మాజీ జడ్పిటిసి ఎమ్మె శ్రీలత సత్యనారాయణ**

**కొత్తూరు ఆగస్టు 09 ( ప్రజా జ్యోతి)** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బోనాల పండుగ ప్రతీకగా నిలుస్తుందని ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి అన్నారు.ఆదివారం కొత్తూరు మండలం పెంజర్ల గ్రామంలో నిర్వహించిన మహాకాలమ్మ,బీరప్ప స్వామి బోనాల ఉత్సవాలకు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సి నవీన్ రెడ్డి మాట్లాడుతూ.. సంస్కృతీ సంప్రదాయాలకు తెలంగాణ ఆత్మగౌరవానికి,విశిష్ట సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక బోనాలు అని ఆయన కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ శ్రీలత సత్యనారాయణ,మాజీ సర్పంచ్ వన్నం బాల్ రాజ్, మాజీ ఉపసర్పంచ్ పాముల రమేష్,సుధాకర్,బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు సంగుడెం జంగయ్య,నాయకులు కుమ్మరి పోచయ్య,వన్నం బీరయ్య, పలుగుట్ట మల్లేష్,పొన్నం శేఖర్,కోట మల్లేష్,బి రాజు,జైపాల్,మామిడి రాజేందర్ రెడ్డి,రాముట్ల రాములు,పొన్నం జంగయ్య,పొన్నం రాజు, పొన్నం యాదయ్య, మంద శీను,మంద కుమార్,కురుమ,శివ చారి,యాదవ సంఘం సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.







# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**తలకొండపల్లి,ఆగస్టు 09 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండలంలోని మాదాయిపల్లి గ్రామానికి చెందిన కటికెల పర్వతాలు వారం రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు.ఈ విషయాన్ని గ్రామ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు తుడుం భాస్కర్ ద్వారా తెలుసుకున్న తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శాతబ్ది టౌన్ షిప్ అధ్యక్షులు లింగారావుపల్లి సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు.మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఆదివారం రూ.4వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని స్థానిక నాయకుల ద్వారా అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ చిల్కం ఆంజనేయులు,వార్డు సభ్యులు మాదిగట్ల యాదయ్య,భూషమోని చంద్రమౌళి,చిల్కం రవికుమార్,మాదిగట్ల అమరేందర్,మాదిగట్ల బయ్యా గౌరయ్య,రామస్వామి,శీలం శ్రీనయ్య,మాదిగట్ల రాము,కటికేల నర్సింహా,కటికెల రవి,కటికెల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి దీవెనలతో చేవెళ్ల ప్రజలు సుభిక్షంగా ఉండాలి

**అంగడి బజార్‌లో ఘనంగా ఆషాఢ మాస బోనాలు**





**తొట్టెల ఊరేగింపును ప్రారంభించిన ఎమ్మెల్యే కాలే యాదయ్య**

**చేవెళ్ల, ఆగస్టు 09 (ప్రజా జ్యోతి):** చేవెళ్ల పట్టణంలోని అంగడి బజార్ 18వ వార్డులో ఆషాఢ మాస బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. సీనియర్ నాయకుడు మంగలి బాల్‌రాజు, కౌన్సిలర్ మంగలి కళ్యాణి యాదగిరి ఆధ్వర్యంలో బోనాల వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం నుంచి అమ్మవారి తొట్టెలను డప్పు దరువులు, మేళతాళాల నడుమ ఊరేగింపుగా తీసుకెళ్లారు. స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య కార్యక్రమానికి హాజరై తొట్టెల ఊరేగింపును ప్రారంభించారు. ఈ సందర్భంగా పోతురాజులతో కలిసి ఎమ్మెల్యే యాదయ్య ఉత్సాహంగా నృత్యం చేయడంతో భక్తుల్లో సందడి నెలకొంది. పోతురాజుల విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఊరేగింపులో మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే కాలే యాదయ్య అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అమ్మవారి దీవెనలతో చేవెళ్ల ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను ప్రజలంతా భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, మహిళలు, స్థానికులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# లక్ష్మీ నగర్ బోనాల సంబరాల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ హబ్సిగూడ డివిజన్ ప్రెసిడెంట్ కంది శ్రవణ్ కుమార్ రెడ్డి



**ఉప్పల్,ఆగస్ట్9,(ప్రజాజ్యోతి):** శ్రీ శ్రీ శ్రీ లాల్ దర్వాజ మహంకాళి అమ్మవారి బోనాల సందర్భంగా లక్ష్మీ నగర్ కాలనీ వాసుల ఆహ్వానం మేరకు శ్రీ పోచమ్మ అమ్మవారి ఆలయంలో హబ్సీగూడ డివిజన్ ప్రెసిడెంట్ కంది శ్రవణ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి కృపా కటాక్షలు డివిజన్ ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు కంది శ్రవణ్ రెడ్డి ని శాలువ కప్పి సన్మానించారు. అనంతరం భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఈ వేడుకల్లో డివిజన్ జనరల్ సెక్రటరీ ధర్మా నాయక్, కాంగ్రెస్ నాయకులు కలిపాక శివ, అనిల్ మామిడాల, వినోద్ నాయక్, రాకేష్, మధు, రంజిత్, నాగేందర్, పవన్, సాత్విక్, రాహుల్, మహేష్, శ్రీను, మహేష్, గణేష్ సూర్య, గోపి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ దయ ప్రజలందరిపై ఉండాలి

**మక్తగూడ సర్పంచ్ బోకుల శ్రీరాములు**

**మక్తగూడలో ఘనంగా పోచమ్మ మైసమ్మ బోనాలు**



**కొత్తూరు ఆగస్టు 09 (ప్రజా జ్యోతి)** అమ్మవారి ఆశీస్సులు,దయ ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని,అందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని మక్తగూడ సర్పంచ్ బోకుల శ్రీరాములు ఆకాంక్షించారు. ఆదివారం కొత్తూరు మండలంలోని మక్తగూడ గ్రామంలో ఆషాఢ మాస బోనాల ఉత్సవాలలో భాగంగా సర్పంచ్ బోకుల శ్రీరాములు ఆధ్వర్యంలో పోచమ్మ,మైసమ్మ బోనాలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి పరిసర ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు అమ్మవారికి ప్రత్యేక మొక్కుబడులు చెల్లించుకుని, తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాములు గౌడ్,మాజీ సర్పంచ్ కాట్నా రాజు,గ్రామ కమిటీ అధ్యక్షుడు దయ్యాల మల్లేష్, వార్డు సభ్యులు బోకుల రాజు, దయ్యాల రజిత శ్రీను,కాట్న యశోద,కాట్న లావణ్య శ్రీను,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా జిఎంపిఎస్ మహాసభలను జయప్రదం చేయండి

**జిఎంపిఎస్ జిల్లా కార్యదర్శి అమీర్పేట్ మల్లేష్**


**మండల కార్యదర్శి బర్ల మల్లేష్ ఆధ్వర్యంలో సమావేశం**

**రేపు వైష్ణవి గార్డెన్లో జిఎంపిఎస్ జిల్లా మహాసభలు**



**యాచారం, ఆగస్టు 09 (ప్రజాజ్యోతి):** గొర్రెల మేకల పెంపకం దారుల సమస్యలు పరిష్కరించడంతోపాటు గొర్రెలకు మేకలకు నట్టల నివారణ మందులు సకాలంలో అందించాలని గొర్రెల మేకల పెంపకం దారుల జిల్లా కార్యదర్శి అమీర్పేట్ మల్లేష్ చెప్పారు. రేపు జరగనున్న జిల్లా మహాసభల నేపథ్యంలో మండల కేంద్రంలో జిఎంపిఎస్ మండల కార్యదర్శి బర్ల మల్లేష్ ఆధ్వర్యంలో ముఖ్య నాయకుల సమావేశం, మహాసభల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అమీర్పేట్ మల్లేష్ మాట్లాడారు. రెండవ విడత గొర్రెల పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. రేపు జిల్లా మహాసభలు వైష్ణవి గార్డెన్లో జరగనున్నాయని అన్ని గ్రామాల సొసైటీ అధ్యక్షులు, కార్యదర్శులు, కుల సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో అధ్యక్షులు అచ్చన రమేశ్ , ఆంజనేయులు మహేష్ తదితరులు ఉన్నారు.

# మూసాపేట్ చిత్తారమ్మ తల్లిని దర్శించుకున్న మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్



మూసాపేట్‌లోని శ్రీ శ్రీ శ్రీ చిత్తారమ్మ తల్లి అమ్మవారి ఆలయాన్ని మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ మున్నూరు కాపు సంఘం ప్రతినిధులతో కలిసి ఆదివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆయన, మూసాపేట్ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని అమ్మవారిని ప్రార్థించారు. ఆలయానికి విచ్చేసిన తూము శ్రావణ్ కుమార్‌కు ఆలయ కమిటీ సభ్యులు సాదర స్వాగతం పలికి అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తూము శ్యామ్ సుందర్, జిల్లా జీత్ రావు, శ్రీధర్, సక్కూరి బాబురావు, ఉప్పు వేణు, బాశెట్టి ప్రభాకర్, సప్పిడి వెంకటేష్, సప్పిడి శ్రీనివాస్, తూము మధు, మహేష్, కిరణ్, తూము మనోజ్, రామకృష్ణ తదితర మున్నూరు కాపు సంఘం నాయకులు, ఆలయ కమిటీ ప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# భౌరంపేట్ మరియు ఇందిరమ్మ కాలనీలలో బోనాల పండుగ వేడుకల్లో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు..



**కుత్బుల్లాపూర్ ఆగష్టు 9(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ సర్కిల్ పరిధిలోని భౌరంపేట్ మరియు భౌరంపేట్ ఇందిరమ్మ కాలనీలో ఆదివారం బోనాల పండుగ వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఉదయం నుంచే భక్తులు ఆలయాలకు చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.భౌరంపేట్‌లోని పురాతన పోచమ్మ ఆలయంలో బోనాల పండుగ సందర్భంగా ఘటం కుండను ఊరేగింపుగా తీసుకువచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే దుర్గాదేవి ఆలయంలో మహా చండీయాగం ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా భౌరంపేట్‌లోని పోచమ్మ ఆలయం, దుర్గాదేవి ఆలయంతో పాటు ఇందిరమ్మ కాలనీలోని వివిధ ఆలయాల్లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు బిఆర్ఎస్ నాయకులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమాల్లో పిఏసిఎస్ చైర్మన్ మిద్దెల బాల్‌రెడ్డి , మాజీ కౌన్సిలర్లు శంభీపూర్ కృష్ణ , నర్సారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి ,బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బెంబేడి బుచ్చిరెడ్డి , ఎస్ వి సురేందర్‌రెడ్డి , పోలీస్ గోవింద్‌రెడ్డి , ధర్మారెడ్డి , మురళీ యాదవ్ , విష్ణువర్ధన్‌రెడ్డి మరియు కామేశ్వరరావు, లక్ష్మణ్, గోపాల్, శ్యామ్, దిలీప్ మరియు నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు , భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రామంతాపూర్ లో ఘనంగా బోనాల ఉత్సవాలు

**అమ్మవారి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి**





**ఉప్పల్,ఆగస్టు9,(ప్రజాజ్యోతి):** తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు బోనాల ఉత్సవాలు ప్రతిక అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి అన్నారు ఆదివారం బోనాల ఉత్సవాల భాగంగా రామంతపూర్ ఆలయాలను సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారు ఆశీస్సులు తీసుకున్నారు ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్ గంథం జ్యోత్స్న నాగేశ్వరరావు బి ఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పాత్లావత్ ఉనెమ్మ అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందజేత



**జూలపల్లి,ఆగస్టు 09 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండలంలోని జూలపల్లి గ్రామానికి చెందిన 8వ వార్డు సభ్యురాలు పాత్లావత్ ఉనెమ్మ గుండెపోటుతో అకస్మాత్తుగా మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.కుటుంబంలో ఒక్కసారిగా జరిగిన ఈ సంఘటనతో వారి కుటుంబ సభ్యులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు.ఈ కష్ట సమయంలో మృతురాలి కుటుంబానికి అండగా నిలిచేందుకు గ్రామ సర్పంచ్ కడారి శేఖర్ యాదవ్,డిప్యూటీ సర్పంచ్ ఇంద్రకంటి శ్రీశైలం గౌడ్,వార్డు సభ్యులు,గ్రామ యువత ముందుకు వచ్చారు.అంత్యక్రియలకు సహాయంగా రూ.20వేల రూపాయలు ఆర్థిక సాయాన్ని సమీకరించి మృతురాలి భర్త లస్కర్ నాయక్‌కు ఆదివారం అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్,డిప్యూటీ సర్పంచ్ మాట్లాడుతూ ఉనెమ్మ మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు.కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ,గ్రామంలో ఆపదలో ఉన్న కుటుంబాలకు ఎల్లప్పుడూ తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,యువకులు,నాయకులు తదితరులున్నారు.

# మల్లాపూర్ లో ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ముఖ్యఅతిథిగా ఆకారపు అరుణ్ పటేల్**



**ఉప్పల్,ఆగస్టు9,(ప్రజాజ్యోతి)** మల్లాపూర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మెరుపుల జయంత్ గౌడ్ ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది. ముఖ్య అధితి గా ఉప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్ పటేల్ పాలుగోన్నారు. యూత్ కాంగ్రెస్ జండా ను ఆవిష్కరణ చేసిన అనంతరం కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమం లో మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జమీల బేగం, మాజీ అధ్యక్షులు కప్పర సాయి కిరణ్, డీసీసీ సెక్రటరీ దంటూరి రాజు, బాలరాజ్ గౌడ్ సీనియర్ నాయకులు మెరుపుల బాలరాజ్, నెమలి అనిల్, బెల్లం శ్రీనివాస్,టిల్లు ముదిరాజ్,మనోహర్,విజయ్ రెడ్డి,జానీ పాషా, అన్వార్, సోనీ, రాంపల్లి సాయి, గుడిసె సాయి, టిల్లు, మధు యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ వినేష్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రణీత్,గణేష్ పర్వాజ్, ఇంతియాజ్ మని సత్యం మరియు కాంగ్రెస్ నాయకులు పాలుగోన్నారు.

# బోనాల పండుగ సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్న నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ ఆగష్టు 9(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగ సందర్భంగా నియోజకవర్గంలోని బాచుపల్లి, నిజాంపేట్ 2దీఎఖ , బండారి లేఔట్, మల్లంపేట్ ప్రాంతాల్లోని శ్రీశ్రీశ్రీ నల్ల పోచమ్మ, శ్రీశ్రీశ్రీ ఎల్లమ్మ ఆలయాల్లో నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఆనందంగా జీవించాలని, నియోజకవర్గంలో శాంతి, అభివృద్ధి, సౌభ్రాతృత్వం మరింతగా వెల్లివిరియాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి అమ్మవారిని ప్రార్థించారు. ఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతూ, బోనాల పండుగ తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి, ఘనమైన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. తరతరాలుగా కొనసాగుతున్న ఈ పవిత్ర పండుగను ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా నాయకులు, యువజన నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, ఆలయ కమిటీ సభ్యులు మరియు స్థానిక ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు

# కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని బోనాల ఉత్సవాలో పాల్గొన్న తెలంగాణ స్టేట్ ప్రోటోకాల్ కో ఆర్డినేషన్ వైస్ చైర్మన్ బొంగునూరి కిషోర్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 9(ప్రజా జ్యోతి )** పోచంపల్లి ,బౌరంపేట్,సూరారం రాజీవ్ గాంధీ నగర్, సాయి బాబా నగర్,సూరారం కాలనీ,బదుర్ పల్లి గ్రీన్ హిల్స్ కాలనీ,మరియు బదుర్ పల్లి ఇందిరమ్మ కాలనీ,శ్రీ రామ్ నగర్ కాలనీ గండి మైసమ్మ,ఈ కార్యాక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,శ్రీధర్ రెడ్డి,సాధు యాదవ్,శ్రీశైలం యాదవ్, మహేందర్ రెడ్డి,అమర్ పటేల్,పద్మ రావు,కిరణ్,కృష్ణ,మహేష్,మరియు టీమ్ బీకేఆర్ సభ్యులు

# అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి: కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 9(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో జరిగిన ఆషాఢ మాస బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ ఈ సందర్భంగా మల్లంపేట్, మహేశ్వరం, బౌరంపేట్, గండిమైసమ్మ, డి.పోచంపల్లి, సారేగూడెం, శంభీపూర్, మరియు పలు ప్రాంతాల్లో అమ్మవారి ఆలయాలను సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు., ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు మరియు సిరిసంపదలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. మహిళలు బోనాలు సమర్పించడం మరియు భక్తులు ఉత్సాహంగా పాల్గొనడంతో ఈ ఉత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుగుతాయన్నారు. బోనాలు తెలంగాణ సంస్కృతిలో ఒక విశిష్టమైన సంప్రదాయమని, స్థానిక నాయకులు, ప్రజలు మరియు భక్తులతో కలిసి ఈ ఉత్సవాల్లో పాల్గొనడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్లు, నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

# బోనాల పండుగ సందర్భంగా దేవాలయాలను సందర్శించిన సిపిఐ బృందం.



**కుత్బుల్లాపూర్ ఆగష్టు 9(ప్రజా జ్యోతి )** నేడు జరిగిన బోనాల పండుగ సందర్భంగా జగద్గిరిగుట్ట మరియు రోడా మేస్త్రి నగర్ డివిజన్లోని అనేక ఆలయాలను సిపిఐ నాయకత్వం సందర్శించి అమ్మ వారిని దర్శించుకుని ఆశీస్సులు పొంది ప్రజలందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమామహేష్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఏసురత్నం సహాయ కార్యదర్శి హరినాథ్ రావు రాములు మండలం అధ్యక్షులు కోశాధికారి సదానంద కృష్ణ నరసయ్య శేఖర్ సాయిలు,భాస్కర సురేష్ శ్రీనివాస్ చారి లతోపాటు అయాబస్తీల కమిటీల నాయకులు పాల్గొని సిపిఐ నాయకత్వాన్ని శాలువా తో సన్మానించడం జరిగింది.

# డబ్బు కాదు.. జీవితమే అసలైన సంపద!

**ధనం ఉన్నా ప్రశాంతతకు కొరతే.. ధనం లేకున్నా ఆశే బలం.. మధ్యతరగతి జీవితం మాత్రం బాధ్యతలు--బాధ్యతల మధ్య నిరంతర సమతుల్యత!**

**నాగారం, ఆగస్టు 9:** మనిషి జీవితంలో డబ్బుకు ఎంతో ప్రాధాన్యత ఉంది. డబ్బు లేకుండా నేటి సమాజంలో కనీస అవసరాలను తీర్చుకోవడం కూడా కష్టమే. మంచి విద్య, వైద్యం, సొంత ఇల్లు, పిల్లల భవిష్యత్తు, వృద్ధాప్య భద్రత.. ప్రతి అంశానికీ ఆర్థిక వనరులు అవసరం. అయితే డబ్బు ఉంటేనే సంతోషం.. డబ్బు లేకుంటేనే దుఃఖం అని జీవితాన్ని రెండు రంగుల్లో చూడటం మాత్రం సరైనది కాదు. ఎందుకంటే ధనవంతుడి సమస్యలు వేరు.. పేదవాడి కష్టాలు వేరు.. మధ్యతరగతి మనిషి పోరాటం మరింత ప్రత్యేకం.

సంపద పెరిగితే.. బాధ్యతలు కూడా పెరుగుతాయి

డబ్బున్న వ్యక్తి జీవితం బయటకు చూస్తే ఎంతో సౌకర్యవంతంగా కనిపిస్తుంది. పెద్ద ఇల్లు, ఖరీదైన వాహనాలు, మంచి జీవనశైలి, వ్యాపారాలు, ఆస్తులు.. ఇవన్నీ ఉన్నా ఆ సంపదను నిలబెట్టుకోవడం, పెంచడం, సరైన వారసత్వ ప్రణాళిక చేయడం, వ్యాపార ఒత్తిళ్లను ఎదుర్కోవడం వంటి బాధ్యతలు ఉంటాయి. కొన్నిసార్లు సంపద చుట్టూ ఏర్పడే సంబంధాల్లో నిజమైన అనుబంధం ఏది? ప్రయోజనం కోసం ఏర్పడిన సంబంధం ఏది? అనే అనుమానాలు కూడా కలుగుతాయి. పిల్లలకు సంపదను అందించడంతో పాటు దాని విలువను నేర్పడం కూడా పెద్ద బాధ్యతే.

**డబ్బు సౌకర్యాన్ని పెంచుతుంది.. కానీ బాధ్యతలను కూడా పెంచుతుంది.**

పేదరికం.. ప్రతిరోజూ ఒక పరీక్ష ఆర్థికంగా బలహీనమైన కుటుంబాల్లో జీవితం ప్రతి రోజూ కొత్త సవాలును విసురుతుంది. ఉదయం నుంచి రాత్రి వరకు కష్టపడి సంపాదించినా కుటుంబ అవసరాలు పూర్తిగా తీరని పరిస్థితులు ఉంటాయి. పిల్లల చదువు, ఇంటి అద్దె, ఆహారం, వైద్యం వంటి కనీస అవసరాలే భారంగా మారవచ్చు. అనుకోని అనారోగ్యం వస్తే అప్పు చేయాల్సి రావచ్చు. పని దొరకని రోజు ఇంటి ఖర్చుపై ప్రభావం పడవచ్చు. పిల్లలకు మంచి అవకాశాలు కల్పించాలనే కోరిక ఉన్నా ఆర్థిక పరిస్థితులు అడ్డుగా నిలవవచ్చు. అయితే పేదరికం మనిషి సామర్థ్యానికి కొలమానం కాదు. అవకాశం లభించని మనిషి, సామర్థ్యం లేని మనిషి ఒకరు కాదు. కష్టపడే వారికి విద్య, నైపుణ్యం, ఉపాధి అవకాశాలు లభిస్తే వారి జీవితాల్లో గొప్ప మార్పు సాధ్యమే.


మధ్యతరగతి.. కలలు పెద్దవి, ఆదాయం పరిమితం

మధ్యతరగతి కుటుంబాల జీవితం సమాజంలో అత్యంత ప్రత్యేకమైనది. వారి ఆశలు చిన్నవి కావు. పిల్లలకు మంచి విద్య కావాలి. సొంత ఇల్లు కావాలి. మంచి ఉద్యోగం కావాలి. తల్లిదండ్రులకు మెరుగైన వైద్యం అందించాలి. పిల్లల భవిష్యత్తుకు పొదుపు చేయాలి. వృద్ధాప్యంలో ఎవరి మీదా ఆధారపడకుండా ఉండాలి. కానీ ఈ కలలన్నింటికీ ఆదాయం ఒక పరిమితిలోనే ఉంటుంది. జీతం పెరిగినా ఖర్చులు పెరుగుతాయి.. అవసరాలు పెరిగినా ఆదాయం అదే వేగంతో పెరగదు. రుణ వాయిదాలు, విద్యా ఖర్చులు, ఇంటి నిర్వహణ, వైద్యం, ప్రయాణం, కుటుంబ వేడుకలు.. ఇలా ప్రతి నెలా కొత్త లెక్కలు మొదలవుతాయి.

అందుకే మధ్యతరగతి వ్యక్తి జీవితంలో సంపాదన కంటే ఆర్థిక ప్రణాళిక ఎంతో ముఖ్యమైనది.

పోలికలే మన ప్రశాంతతను దోచుకుంటున్నాయా?

ఇతరుల జీవనశైలిని చూసి మన జీవితాన్ని అంచనా వేయడం నేటి సమాజంలో పెరిగిన మరో సమస్య. ఎవరో కొత్త కారు కొన్నారు.. మరొకరు విదేశీ పర్యటనకు వెళ్లారు.. ఇంకొకరు విలాసవంతమైన ఇల్లు కట్టుకున్నారు. వాటిని చూసి మనకు కూడా అవన్నీ కావాలని అనుకోవడం సహజమే. కానీ మనకు కనిపించేది వారి జీవితం యొక్క వెలుపలి భాగం మాత్రమే. వారి అప్పులు, బాధ్యతలు, కుటుంబ సమస్యలు, మానసిక ఒత్తిళ్లు మనకు కనిపించవు. అందుకే ఇతరులతో పోటీ పడటం కంటే నిన్నటి మనతో మనమే పోటీ పడాలి. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం మన పొదుపు పెరిగిందా? ఆరోగ్యం మెరుగుపడిందా? పిల్లల భవిష్యత్తుకు మరింత భద్రత ఏర్పడిందా? కుటుంబంలో అనుబంధం పెరిగిందా? ఇవే అసలైన విజయ సూచికలు.



పిల్లలకు ఆస్తి కంటే ఆర్థిక క్రమశిక్షణ ముఖ్యం

తల్లిదండ్రులు పిల్లల కోసం సంపద కూడబెట్టడం మంచిదే. కానీ పిల్లలకు ఆస్తులు ఇచ్చే ముందు ఆస్తులను నిర్వహించే జ్ఞానం ఇవ్వాలి. డబ్బు ఎలా సంపాదించాలి? అవసరానికి ఎంత ఖర్చు చేయాలి? ఎంత పొదుపు చేయాలి? అప్పు ఎప్పుడు తీసుకోవాలి? కోరికలు, అవసరాల మధ్య తేడా ఏమిటి? కష్టపడి సంపాదించిన డబ్బు విలువ ఏమిటి? అనే విషయాలను చిన్న వయస్సులోనే నేర్పాలి. ఆస్తి పిల్లలకు భద్రత ఇవ్వవచ్చు.. కానీ ఆర్థిక క్రమశిక్షణ వారికి జీవితాంతం అండగా ఉంటుంది.

డబ్బు కోసం ఆరోగ్యాన్ని తాకట్టు పెట్టొద్దు

సంపాదన కోసం ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేసే అలవాటు ప్రమాదకరం. ఆరోగ్యం దెబ్బతిన్న తర్వాత సంపాదించిన డబ్బంతా వైద్య ఖర్చులకే వెళ్లే పరిస్థితి రావచ్చు. సమయానికి ఆహారం, తగిన నిద్ర, శారీరక వ్యాయామం, మానసిక విశ్రాంతి, కుటుంబంతో సమయం.. ఇవన్నీ జీవితంలో భాగం కావాలి. సంపాదన కోసం జీవించాలి.. కానీ జీవించడానికే సంపాదిస్తున్నామనే విషయాన్ని మర్చిపోవద్దు.

కుటుంబమే మనిషి మొదటి సంపద

డబ్బుతో మనకు అవసరమైన అనేక వస్తువులు కొనగలం. కానీ తల్లిదండ్రుల ప్రేమను, జీవిత భాగస్వామి నమ్మకాన్ని, పిల్లల ఆప్యాయతను, నిజమైన స్నేహితుడి అండను కొనలేం. కాబట్టి సంపాదనతో పాటు కుటుంబ సంబంధాలకు కూడా సమయం కేటాయించాలి. ఒకే ఇంట్లో ఉంటూ ఒకరితో ఒకరు మాట్లాడుకోలేని పరిస్థితి ఏర్పడితే ఎంత సంపద ఉన్నా ఆ కుటుంబం సంపూర్ణంగా ఉన్నట్లు కాదు.

నిజమైన ధనవంతుడు ఎవరు?

ఎక్కువ డబ్బున్నవాడే ధనవంతుడు కాదు. ఉన్నదానితో సంతృప్తిగా జీవిస్తూ, అవసరమైనప్పుడు ఇతరులకు సహాయం చేయగలిగినవాడు నిజమైన ధనవంతుడు.

ఆరోగ్యం ఉన్నవాడు ధనవంతుడు.

కుటుంబం తనతో సంతోషంగా ఉన్నవాడు ధనవంతుడు.

నమ్మకమైన మనుషులు చుట్టూ ఉన్నవాడు ధనవంతుడు.

ఎవరైనా కష్టంలో ఉన్నప్పుడు అండగా నిలబడగలిగినవాడు ధనవంతుడు.

తన వల్ల మరొకరి జీవితంలో వెలుగు నింపగలిగినవాడు అసలైన సంపన్నుడు.

చివరికి మనతో వచ్చేది డబ్బు కాదు.. మన విలువ!

జీవితాంతంలో మనిషి ఎంత సంపాదించాడన్న ప్రశ్న కంటే.. ఎలా సంపాదించాడు? ఎలా జీవించాడు? ఎంతమందికి ఉపయోగపడ్డాడు? ఎంతమంది హృదయాల్లో స్థానం సంపాదించాడు? అన్నదే ముఖ్యమవుతుంది.

అందుకే డబ్బును తక్కువగా చూడకూడదు.. అదే సమయంలో డబ్బునే జీవితంగా భావించకూడదు. సంపాదనలో నిజాయితీ, ఖర్చులో నియంత్రణ, పొదుపులో ముందుచూపు, సంబంధాల్లో ప్రేమ, జీవితంలో మానవత్వం ఉంటేనే సంపదకు సార్థకత ఉంటుంది.

"సంపద మన జీవితాన్ని నడపకూడదు.. మన జీవితం సంపదను నడిపించాలి!"

డబ్బు ఉన్నప్పుడు వినయం ఉండాలి.

డబ్బు లేనప్పుడు ధైర్యం ఉండాలి.

మధ్యతరగతిలో ఉన్నప్పుడు ఓర్పు ఉండాలి.

ఎలాంటి పరిస్థితుల్లో ఉన్నా మానవత్వం మాత్రం కోల్పోకూడదు.

ఎందుకంటే చివరికి మనిషి ఖాతాలో ఎంత డబ్బు మిగిలిందన్నది కాదు.. అతని జీవితంలో ఎంత ప్రేమ, గౌరవం, నమ్మకం, మంచితనం మిగిలాయన్నదే అసలైన సంపద.

సి. హెచ్. కాశీ విశ్వనాథ్
మేనేజింగ్ డైరెక్టర్, వేణు ఫీడ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్
వైస్ ప్రెసిడెంట్, బీజేపీ తెలంగాణ స్టేట్ బ్రాంచ్

# అమ్మ ఆశీస్సులు ప్రజలపై ఉండాలి

మున్సిపల్ చైర్మన్ దేవర సమత వెంకట్‌రెడ్డి

భగత్‌సింగ్ కాలనీలో ఘనంగా బోనాలు



**చేవెళ్ల ఆగస్టు 09(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపల్ పట్టణంలోని 16, 17వ వార్డుల పరిధిలోని భగత్‌సింగ్ నగర్ కాలనీలో నవయువ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బోనాల వేడుకలు ఘనంగా నిర్వహించారు. మల్లన్నగట్టు నుంచి పోచమ్మ ఆలయం వరకు కాలనీవాసులు బోనాలు ఎత్తుకుని ఊరేగింపుగా తరలివచ్చారు. అనంతరం పోచమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించారు. బోనాల వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ దేవర సమత వెంకట్ రెడ్డి, 17వ వార్డు కౌన్సిలర్ కృష్ణ నాయక్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సమత వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. భగత్‌సింగ్ నగర్ కాలనీలో సంప్రదాయబద్ధంగా బోనాల వేడుకలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. పోచమ్మ అమ్మవారి ఆశీస్సులతో కాలనీ వాసులంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించారు. డప్పు చప్పుళ్లు, భక్తుల సందడితో ఆలయ పరిసరాలు పండుగ వాతావరణాన్ని సంతరించుకున్నాయి. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో నవయువ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు సాయికుమార్, చాకలి రాజు, వడ్డే మల్లేష్, శేఖర్, సత్యనారాయణ, రాజశేఖర్ చారి, యువత, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# మూసాపేట్ చిత్తారమ్మ తల్లిని దర్శించుకున్న మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్



**కూకట్ పల్లి, ఆగస్టు 09 (ప్రజా జ్యోతి) :** మూసాపేట్‌లోని శ్రీ శ్రీ శ్రీ చిత్తారమ్మ తల్లి అమ్మవారి ఆలయాన్ని మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ మున్నూరు కాపు సంఘం ప్రతినిధులతో కలిసి ఆదివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆయన, మూసాపేట్ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని అమ్మవారిని ప్రార్థించారు. ఆలయానికి విచ్చేసిన తూము శ్రావణ్ కుమార్‌కు ఆలయ కమిటీ సభ్యులు సాదర స్వాగతం పలికి అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తూము శ్యామ్ సుందర్, జిల్లా జీత్ రావు, శ్రీధర్, నక్కూరి బాబురావు, ఉప్పు వేణు, బాశెట్టి ప్రభాకర్, సప్పిడి వెంకటేష్, సప్పిడి శ్రీనివాస్, తూము మధు, మహేష్, కిరణ్, తూము మనోజ్, రామకృష్ణ తదితర మున్నూరు కాపు సంఘం నాయకులు, ఆలయ కమిటీ ప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్టు పారాయణ రెడ్డి కన్నుమూత

నివాళులర్పించిన ఎమ్మెల్యే కాలే యాదయ్య.. కుటుంబ సభ్యులకు పరామర్శ



**చేవెళ్ల ఆగస్టు 09(ప్రజా జ్యోతి):** సీనియర్ పాత్రికేయుడు తీగ పారాయణ రెడ్డి మృతి పట్ల చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య ప్రగాఢ సానుభూతి తెలిపారు. పారాయణ రెడ్డి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. ఆయన మృతి జర్నలిజం రంగానికి తీరని లోటని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# పుట్టినరోజు వేడుకలకు వెళ్తానని చెప్పివెళ్లిన యువకుడు అదృశ్యం

**కూకట్ పల్లి, ఆగస్టు 09 (ప్రజా జ్యోతి) :** కేపీహెచ్‌బీ కాలనీలోని రామ్ నరేష్ నగర్‌లో నివాసం ఉంటున్న 29 ఏళ్ల నర్సింగ్ రామ్ అదృశ్యమయ్యాడు. ఆగస్టు 8న తన పుట్టినరోజు సందర్భంగా బోడుప్పల్‌లోని తన అక్క ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులతో కలిసి వేడుకలు జరుపుకుంటానని చెప్పి ఉదయం ఇంటి నుంచి బయలుదేరిన నర్సింగ్ రామ్ ఆ తర్వాత కనిపించకుండా పోయాడు. నర్సింగ్ రామ్‌కు బావ అయిన చీకటి సోమన్న పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. ఫిర్యాదు ప్రకారం.. ఆగస్టు 8న ఉదయం నర్సింగ్ రామ్ తమ ఇంటికి వస్తాడని భావించిన సోమన్న అతని మొబైల్‌కు పలుమార్లు ఫోన్ చేశారు. అయితే ఫోన్ ఎత్తకపోవడంతో అనుమానం వచ్చి నర్సింగ్ రామ్ నివాసానికి వెళ్లారు. అక్కడ అతని స్నేహితుడు స్వామిని విచారించగా.. ఆగస్టు 7న రాత్రి తామిద్దరూ కలిసి భోజనం చేసి గదిలోనే నిద్రించినట్లు తెలిపాడు. ఆగస్టు 8న ఉదయం సుమారు 6.30 గంటలకు నర్సింగ్ రామ్ తన అక్క ఇంటికి బోడుప్పల్ వెళ్లి పుట్టినరోజు జరుపుకుంటానని చెప్పి జేఎన్‌టీయూ మెట్రో స్టేషన్‌కు వెళ్లినట్లు స్వామి వివరించాడు. అయితే జేఎన్‌టీయూ మెట్రో స్టేషన్‌కు వెళ్లిన అనంతరం నర్సింగ్ రామ్ ఎటువైపు వెళ్లాడనే విషయం తెలియరాలేదు. అతని మొబైల్‌కు పలుమార్లు ఫోన్ చేసినప్పటికీ స్పందించకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. బంధువులు, స్నేహితులు, పరిచయస్తులు, చుట్టుపక్కల ప్రాంతాల్లో గాలించినప్పటికీ నర్సింగ్ రామ్ ఆచూకీ లభించలేదు. దీంతో కుటుంబ సభ్యులు పోలీసులను ఆశ్రయించారు. నర్సింగ్ రామ్ వివరాలు: 29 సంవత్సరాలు, సత్యయ్య కుమారుడు, ప్రైవేటు ఉద్యోగి. ఎత్తు సుమారు 5.6 అడుగులు, చామనఛాయగా ఉంటాడు. తెలుగు, హిందీ భాషలు మాట్లాడగలడు. నర్సింగ్ రామ్ ఆచూకీ తెలిసిన వారు పోలీసులకు లేదా కుటుంబ సభ్యులకు సమాచారం అందించాలని కోరుతున్నారు.



# సాయిబాబా కాలనీ నూతన సంక్షేమ సంఘం ప్రమాణ స్వీకారోత్సవం

అధ్యక్షులు,అంతటి బిక్షపతి గౌడ్

ప్రధాన కార్యదర్శి,పాము సుబ్బారెడ్డి



**ఉప్పల్,ఆగస్టు9,(ప్రజాజ్యోతి):** ఉప్పల్ డివిజన్లోని సాయిబాబా కాలనీలో గత ఆదివారం రెండవ తేదీన జరిగిన కాలనీ సంక్షేమ సంఘం ఎన్నికలలో విజయము సాధించిన బిక్షపతి సుబ్బారెడ్డి ప్యానల్ ఫ్యాన్ గుర్తు ఆదివారం 9వ తేదీ ఉదయం 10:30 గంటల సమయంలో కాలనీ సంక్షేమ సంఘం భవనం లో అడాక్ కమిటీ ఏర్పాటు చేసిన ప్రమాణ స్వీకారోత్సవంలో అధ్యక్షుడుగా అంతటి బిక్షపతి గౌడ్ ప్రధాన కార్యదర్శిగా పాము సుబ్బారెడ్డి ప్రమాణం చేశారు,ఈ సందర్భంగా అధ్యక్షులు బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ కాలనీ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని కాలనీ వాసులకు ఎలాంటి సమస్య వచ్చిన తాను ముందుండి సహకారం అందిస్తానని అన్నారు, ప్రధాన కార్యదర్శిగా పాము సుబ్బారెడ్డి మాట్లాడుతూ కాలనీవాసుల తో కలుపుకొని కాలనీ అభివృద్ధి చేస్తూ కాలనీ సమస్యలను తీరుస్తానని మా ప్యానల్ ఎజెండా ప్రకారం డ్రైనేజీ వ్యవస్థ మంచినీటి సమస్య విద్యుత్ సమస్యలతో పాటు కాలనీలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని యు ఎల్ సి విషయంలో అధికారులతో మాట్లాడతారని అలాగే గిరి లేఔట్ లో కమ్యూనిటీ హాల్ కొరకై కాలనీవాసుల సహకారం తీసుకొని ఏర్పాటు చేసే ప్రయత్నం చేస్తామని, అభివృద్ధి విషయంలో ఎక్కడ వెనుకంజ వేయమని అన్నారు అనంతరము అడక్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులకు శుభాకాంక్షలు తెలియజేశారు,

# పాపిరెడ్డినగర్‌లో ఘనంగా బోనాల పండుగ వేడుకలు

**శ్రీ శ్రీ శ్రీ నల్లపోచమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు... పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు**

**కూకట్‌పల్లి, ఆగస్టు 09 (ప్రజా జ్యోతి) :** ఆషాఢ మాసం బోనాల పండుగ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం, వెంకటేశ్వర నగర్ డివిజన్ పరిధిలోని గల పాపిరెడ్డి నగర్ శ్రీ శ్రీ శ్రీ నల్లపోచమ్మ అమ్మవారి ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ పరిసరాలు భక్తులతో సందడిగా మారాయి. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, మాజీ కూకట్‌పల్లి కార్పొరేటర్ సత్యనారాయణ ముఖ్య అతిథులుగా ఆలయానికి విచ్చేసి నల్లపోచమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. అతిథులకు ఘన సన్మానం ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, మాజీ కార్పొరేటర్ సత్యనారాయణలను వెంకటేశ్వరనగర్ (కూకట్‌పల్లి) డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పాపిరెడ్డినగర్ కాంటెస్టెడ్ అధ్యక్షులు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి ఘనంగా సన్మానించారు. శాలువాలతో వారిని సత్కరించి బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. భక్తిశ్రద్ధలతో అమ్మవారి దర్శనం బోనాల పండుగను పురస్కరించుకుని పాపిరెడ్డినగర్‌తో పాటు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. మహిళలు సంప్రదాయబద్ధంగా బోనాలు సమర్పించి అమ్మవారికి తమ మొక్కులు చెల్లించుకున్నారు. ప్రత్యేక పూజల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఆలయ ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొంది. భక్తుల రాకతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. స్థానికులు, మహిళలు, యువత, వృద్ధులు పెద్ద సంఖ్యలో పాల్గొని బోనాల పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు.



సంప్రదాయాలు, భక్తి విశ్వాసాలకు ప్రతీకగా బోనాలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను ప్రతి సంవత్సరం భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారు. అమ్మవారికి బోనం సమర్పించి కుటుంబ సభ్యులు, గ్రామం, ప్రాంత ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలని కోరుకోవడం ఆనవాయితీ. పాపిరెడ్డినగర్‌లోనూ అదే భక్తి భావంతో బోనాల వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాపిరెడ్డినగర్‌కు చెందిన స్థానిక సీనియర్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆలయ నిర్వాహకులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# తమ భూమి కాజేశారంటూ వెల్జాల్‌లో ఆందోళన

**3వ రోజుకు చేరిన బొజ్జమ్మ భూమి కోసం దీక్ష**

**న్యాయం జరిగే వరకు పోరాటం తప్పదంటున్న భూ నిర్వాసితులు**



**తలకొండపల్లి,ఆగస్టు 09 (ప్రజాజ్యోతి)** అక్రమంగా భూమి పట్టా చేసుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని,బాధితులకు తక్షణమే న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ వెల్జాల్ గ్రామ ప్రజలు ఆదివారం నిరసన చేపట్టారు.గ్రామానికి చెందిన ఆయిల్ బొజ్జమ్మ భర్త వెంకటయ్య తమ వారసుల భవిష్యత్తు కోసం షేఖ్ గౌడ్,రవి గౌడ్‌లకు సాగు నిమిత్తం పొలాన్ని ఇచ్చారు.అయితే కొందరు అక్రమంగా ఈ భూమిని తమ పేరిట పట్టా చేయించుకున్నారని బొజ్జమ్మ ఆరోపించారు.తమ భూమిని తమకు ఇప్పించాలని ఆమె కోరారు.బాధితురాలికి గ్రామస్తులు పూర్తి మద్దతు ప్రకటించారు.గౌడ సంఘం అధ్యక్షుడు తిరుమణి రాఘవేందర్ గౌడ్ మాట్లాడుతూ...అక్రమ పట్టాను రద్దు చేసి బాధితుల పేరిట భూమి నమోదు చేయాలని డిమాండ్ చేశారు.న్యాయం జరిగే వరకు నిరసనలు కొనసాగుతాయని తెలిపారు.అనంతరం ఆయిల్ మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ...బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ భూ వ్యవహారంపై తలకొండపల్లి ఎమ్మార్వో,పోలీస్ అధికారులు విచారణ జరపాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.గ్రామ ప్రజలంతా న్యాయం వైపు నిలబడి బాధితులకు అండగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో వెల్జాల్ గ్రామ గౌడ సంఘం అధ్యక్షుడు తిరుమణి రాఘవేందర్ గౌడ్,అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు సుల్తాన్,టిఆర్ఎస్ రాష్ట్ర రక్షణ సేన తలకొండపల్లి మండల అధ్యక్షుడు వద్దే స్థాయి,బహుజన ప్రజాశక్తి రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి బైరపాక బీముడు,బాలయ్య,అయిల్ రవి,బొమ్మ శంకరయ్య,శేఖర్ రెడ్డి,చీపిరి వెంకటయ్య,యుగంధర్ గౌడ్,అభిలాష్ గౌడ్,శ్రీశైలం గౌడ్,గణేష్,రాజేష్,అరుణ్,చేతన్ తదితరులు పాల్గొన్నారు.

# సాయిబాబా కాలనీలో వైభవంగా బోనాల పండుగ

**షాద్ నగర్,ఆగస్టు 09(ప్రజాజ్యోతి):** షాద్ నగర్ మున్సిపాలిటీ 6వ వార్డు పరిధిలోని సాయిబాబా కాలనీలో ఆదివారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు జె. శ్రీనివాసులు, కార్యదర్శి కిరణ్‌కుమార్, కోశాధికారి రాజేశ్వర్ ఆధ్వర్యంలో పోచమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.

కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బసవేశ్వర్ హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. సాయంత్రం కాలనీలో బోనాల ఊరేగింపు ఉత్సాహంగా సాగింది. మహిళలు బోనాలతో తరలిరాగా,



పోతురాజుల నృత్యాలు, డప్పుల మోతలు, ఆటపాటలతో కాలనీ పండుగ శోభను సంతరించుకుంది. కాలనీ పెద్దలు, యువకులు, మహిళలు ఉత్సాహంగా పాల్గొని నృత్యాలు చేస్తూ బోనాలను ఆలయానికి తీసుకెళ్లారు. అనంతరం బోనాలను పోచమ్మ తల్లికి సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నల్లమోని శ్రీధర్ ముదిరాజ్, కౌన్సిలర్లు, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, కాలనీ అభివృద్ధి కమిటీ సభ్యులు, కాలనీ పెద్దలు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# నల్ల పోచమ్మ ఆలయంలో అంగరంగ వైభవంగా బోనాల వేడుకలు

**ముఖ్యఅతిథిగా శివ నరసింహ శాస్త్రి..**

**అమ్మవారికి ప్రత్యేక పూజలు**

**భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించిన భక్తులు**

**ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకల నిర్వహణ**



**ఉప్పల్,ఆగస్టు9,(ప్రజాజ్యోతి):** నాచారం ఇంద్రానగర్‌లోని నల్ల పోచమ్మ దేవాలయంలో బోనాల వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాన్ని ప్రత్యేకంగా అలంకరించగా, భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ముఖ్యఅతిథిగా హాజరైన శివ నరసింహ శాస్త్రి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి బోనాలు సమర్పించారు. భక్తులు భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య సలహాదారులు జి.చంద్రశేఖర్, కె.అశోక్,జి.విజయలక్ష్మి,కె. సత్యనారాయణ, అధ్యక్షులు బి.చంద్రమౌళి ,ప్రధాన కార్యదర్శి పి. రమేష్ కుమార్, కోశాధికారి బి. బాలయ్య, ఉపాధ్యక్షులు జి. రాజి రెడ్డి, కె. అశోక్, ఆర్. శ్రీశైలం, పి. సురేందర్ స్వామి, ఆర్. శ్రీధర్, కె. నిఖిల్ సాయి పాల్గొన్నారు. సంయుక్త కార్యదర్శులు ఎం. ఉమామహేశ్వర చారి, జి. శేఖర్ గుప్తా, టి. రాకేష్, ఎ. అంజయ్య, కె. విజయ్ కుమార్, వి. సాయి కుమార్, పి. ఇంద్రసేన రెడ్డి, కె. యాదగిరి, నిర్వాహకులు డి. కాళిదాస్, ఎ. శ్యామ్ కుమార్, ఈ. శ్రీను నాయక్, జి. బాలసిద్ధులు, పి. రవి కుమార్, పి. రాములు, కె. రవి తదితరులు పాల్గొన్నారు. అలాగే సభ్యులు పి. ప్రభాకర్, ఆర్. బాలమల్లు, కె. వెంకటేష్, కె. సత్యనారాయణ యాదవ్, కె. శ్రీనివాస్, డి. రాంప్రసాద్, ఆర్. కృష్ణ, జి. శ్రీనివాస్, జె. ప్రభాకర్, ఎం. రవి, ఎ. సుధాకర్, జి. శ్రీనివాస్ (జన), జి. శివ, జి. రమేష్, కె. రవి చారి, వి. గోపాల్, చి. మహేష్, ఎ. ఉప్పలయ్య తదితరులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# గ్రామానికి వెలుగు వస్తే ప్రజలకు భద్రత ఉంటుంది

**మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి**

**ప్రజలకు ఉపయోగపడే పనులే నిజమైన అభివృద్ధి**

**మల్లాపూర్ సర్పంచ్ చిట్టేడి నరసింహారెడ్డి**

**సొంత నిధులతో మల్లాపూర్ లో ఐమాక్స్ లైట్స్ ఏర్పాటు**

**హర్షం వ్యక్తం చేస్తున్న వివిధ గ్రామాల ప్రజలు**

**కొత్తూరు ఆగస్టు 09 (ప్రజా జ్యోతి)** గ్రామానికి వెలుగు వస్తే ప్రజలకు భద్రత ఉంటుందని మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి అన్నారు. కొత్తూరు మండలంలోని మల్లాపూర్ గ్రామంలో సర్పంచ్ చిట్టెడి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఐమాక్స్ లైట్స్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాత్రి విధులు ముగించుకొని ఇళ్లకు వెళ్లే రైతులు,కార్మికులు, వ్యాపారులు అత్యవసర పనుల కోసం బయటకు వచ్చే ప్రజలకు కూడా ఈ లైటింగ్ ఎంతో సౌకర్యంగా ఉంటుందని ఆయన అన్నారు.ఈ సందర్భంగా మల్లాపూర్ సర్పంచ్ నరసింహ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ నిధుల కోసం ఎదురు చూడకుండా సొంత నిధులతో గ్రామానికి అవసరమైన లైటింగ్ సదుపాయం కల్పించడం అభినందనీయమని మల్లాపూర్ సర్పంచ్ చిట్టెడి నరసింహారెడ్డి అన్నారు. ఐమాక్స్ లైట్స్ కేవలం విద్యుత్ దీపాలు మాత్రమే కాకుండా.. రాత్రి వేళల్లో ప్రజలకు భద్రతకు ప్రతీకగా నిలుస్తాయని గ్రామస్తులు అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచులు రాములు గౌడ్,శంకర్ నాయక్, వార్డ్ సభ్యులు పవిత్ర జయేందర్ రెడ్డి,స్వాతి రాజేష్,జార్జ్ రెడ్డి,మాజీ సర్పంచులు రాజు,రవి నాయక్,నాయకులు పాపిరెడ్డి,దయానంద్ రెడ్డి, దామోదర్ రెడ్డి,పిన్నింటి సుభాష్ రెడ్డి,శేఖర్ రెడ్డి,కృష్ణ రెడ్డి,అంజి రెడ్డి,మురళీధర్ రెడ్డి, ఎస్ శేఖర్ రెడ్డి,నరేంద్ర రెడ్డి, జితేందర్ రెడ్డి,అక్బర్ పాషా, మహాత్మా రెడ్డి,పెంట రెడ్డి,చిత్రా రాజు,చిత్ర సుధాకర్,బోకుల రాజు,కాట్న శీను,సుధాకర్,చిత్ర దర్శన్,బైండ్ల దర్శన్, కృష్ణ,చిన్న, రఘు,చింటూ, సురేష్ ,శ్రీశైలం,శ్రీను,లింగం గౌడ్, ఎండ్లిమడుగు రాజు గౌడ్, పీ మోహన్ నాయక్,ఆర్ మోహన్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో కాళికాదేవి బోనాల జాతర

-అంగరంగ వైభవంగా అమ్మవారి ఉత్సవాలు

-భారీగా తరలివచ్చిన భక్తజనం

-బోనాలతో అమ్మవారికి నైవేద్యాలు సమర్పించిన మహిళలు

-పలువురు ప్రముఖులకు ఘన సన్మానం

-అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలి

-ఆర్‌బీఎల్‌వో సీఈఓ బుయ్యని శ్రీనివాసరెడ్డి





**తాండూరు, ఆగస్టు 9, ప్రజాజ్యోతి:** వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ కాళికాదేవి ఆలయంలో బోనాల జాతర ఉత్సవాలు ఆదివారం భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా జరిగాయి. దేవాదాయశాఖ అధికారి నరేందర్ నేతృత్వంలో నిర్వహించిన ఈ ఉత్సవాలకు తాండూరు పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. మహిళా భక్తులు సంప్రదాయ దుస్తులు ధరించి బోనాలతో ఆలయానికి చేరుకుని అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.అనంతరం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పరిసరాలు భక్తుల సందడితో కిటకిటలాడాయి. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు.ఈ సందర్భంగా దేవాదాయశాఖ ఆధ్వర్యంలో పలువురు ప్రముఖులను శాలువా తో ఘనంగా సన్మానించి ప్రసాదం అందజేశారు.ఈ ఉత్సవాల్లో పాల్గొన్న ఆర్‌బీఎల్‌వో సీఈఓ బుయ్యని శ్రీనివాసరెడ్డిని దేవాదాయ శాఖ అధికారి నరేందర్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కాళికాదేవి అమ్మవారి ఆశీస్సులు తాండూరు నియోజకవర్గం ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.ప్రతి యేటా జరిగే అమ్మ వారి ఉత్సావాలలో అమ్మవారికి సమర్పించే ప్రత్యేక నైవేద్యం ఎంతో ప్రతిష్టాత్మకమైనదని గుర్తు చేశారు . అన్ని ప్రాంతాల ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని భక్తులు అమ్మవారిని ప్రార్థిస్తూ బోనాలు సమర్పించారు. బోనాల జాతరను విజయవంతం చేసిన దేవాదాయశాఖ అధికారులు, సిబ్బంది,కమిటీ సభ్యులు,భక్తులకు ఆయన అభినందనలు తెలిపారు. ఈ వేడుకలలో పలు రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, యువకులు,మహిళ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కాసు శ్రీనివాస్ రెడ్డిని పరామర్శించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



**తలకొండపల్లి,ఆగస్టు 09 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగారావుపల్లి గ్రామ సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి యొక్క మాతృమూర్తి కాసు సీతమ్మ ఇటీవల పరమపదించిన నేపథ్యంలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆదివారం వారి స్వగ్రామమైన రామకృష్ణాపురంలో శ్రీనివాస్ రెడ్డిని,వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా కీ.శే సీతమ్మ మృతికి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.శ్రీనివాస్ రెడ్డికి,వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాల్ రెడ్డి,సంజీవరెడ్డి,జగన్ రెడ్డి,అంజిరెడ్డి, శ్రీధర్ రెడ్డి,బొచ్చుపల్లి రాములు తదితరులు పాల్గొన్నారు.

# తొల్కట్టలో బోనాల సందడి

**పోచమ్మ, మైసమ్మకు మొక్కులు చెల్లించిన భక్తులు**



**చేవెళ్ల, ఆగస్టు 09 (ప్రజా జ్యోతి):** తొల్కట్ట గ్రామంలో పోచమ్మ, మైసమ్మ అమ్మవార్ల బోనాల పండుగను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రతి ఇంటి నుంచి మహిళలు, యువకులు, శివసత్తులు బోనాలు ఎత్తుకుని పెద్ద సంఖ్యలో ఊరేగింపుగా తరలివచ్చారు. డప్పు చప్పుళ్లు, భక్తుల నినాదాలతో గ్రామమంతా సందడిగా మారింది. అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించిన గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా భానూరి శివశంకర్ గౌడ్ మాట్లాడుతూ.. పంటలు బాగా పండాలని, రైతులకు పంటలకు మంచి ధర రావాలని కోరారు. గ్రామ ప్రజలంతా సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని పోచమ్మ, మైసమ్మ అమ్మవార్లను వేడుకున్నట్లు తెలిపారు. బోనాల వేడుకల్లో మహిళలు, యువకులు, చిన్నారులు, గ్రామ పెద్దలు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువత, మహిళలు, చిన్నారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# ఓల్డ్ బోయిన్పల్లి భవాని నగర్‌లో ఘనంగా తొట్టెల ఊరేగింపు



**బోయిన్ పల్లి, ఆగస్టు 9. (ప్రజా జ్యోతి):** ఆషాఢ బోనాల పండుగను పురస్కరించుకుని ఓల్డ్ బోయిన్పల్లి భవాని నగర్‌లో రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో తొట్టెల ఊరేగింపు కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.రంగురంగుల తొట్టెలను ప్రత్యేకంగా అలంకరించి, భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి వీధుల్లో ఊరేగింపు చేపట్టారు. మహిళలు, యువత, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని బోనాల పండుగ స్ఫూర్తిని చాటారు. భక్తి, సంప్రదాయం, సాంస్కృతిక వైభవంతో కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది.ఈ సందర్భంగా రమేష్ యాదవ్‌తో పాటు ఆయన చిన్ననాటి స్నేహితులు ఒకేచోట చేరి తొట్టెల ఊరేగింపులో పాల్గొని ఆనందంగా గడిపారు. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ స్నేహితులంతా ఆత్మీయంగా కలుసుకోవడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

బోనాల పండుగ సందర్భంగా ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు రమేష్ యాదవ్ తెలిపారు.కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన భవాని నగర్ ప్రజలకు, స్నేహితులకు, మహిళలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# భారీ జన సందోహం మధ్య మలగళ్ల సతీష్ కుమార్ అంత్యక్రియలు

**షాబాద్ అంబేద్కర్ యూత్ మాజీ అధ్యక్షుడికి కన్నీటి వీడ్కోలు**





**షాబాద్, ఆగస్టు 9:** సూర్య న్యూస్ షాబాద్ అంబేద్కర్ యూత్ మాజీ అధ్యక్షులు మలగళ్ల సతీష్ కుమార్ అంత్యక్రియలు ఆదివారం భారీ జన సందోహం మధ్య నిర్వహించారు. సతీష్ కుమార్ మృతి విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, యువత, వివిధ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఆయనకు ఘనంగా నివాళులర్పించారు.అంబేద్కర్ యూత్ అధ్యక్షుడిగా పనిచేసిన సమయంలో సతీష్ కుమార్ యువతకు అందుబాటులో ఉంటూ సామాజిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నారని పలువురు గుర్తుచేసుకున్నారు. ఆయన మృతి షాబాద్ ప్రాంతంలో విషాదాన్ని నింపిందని, యువతకు ఆయన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని పేర్కొన్నారు.అంత్యక్రియల సందర్భంగా కుటుంబ సభ్యులను పలువురు పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. భారీగా తరలివచ్చిన జన సందోహం మధ్య సతీష్ కుమార్‌కు కన్నీటి వీడ్కోలు పలికారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com

## యాలాలలో వైభవంగా ఆషాఢ బోనాలు

సర్పంచ్ శివయ్య రాజేందర్ రెడ్డి వేడుకల్లో పాల్గొని నృత్యం చేస్తూ సందడి





**యాలాల, ఆగస్టు 9: ప్రజా జ్యోతి** ఆషాఢ మాస బోనాల సందర్భంగా యాలాల మండల కేంద్రంలోని భవానిమాత ఆలయంలో బోనాల వేడుకలను ఆదివారం వైభవంగా నిర్వహించారు.మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాలను నెత్తిన ఎత్తుకుని ఊరేగింపుగా ఆలయానికి చేరుకుని అమ్మవారికి సమర్పించారు.మహిళల బోనాల ఊరేగింపుతో యాలాల పురవీధులు భక్తి పారవశ్యంతో నిండిపోయాయి. బోనాల వేడుకల్లో డప్పు, డోలు వాయిద్యాల మోతలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.పోతురాజుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. వాయిద్యాల దరువులతో యువత,మహిళలు ఉత్సాహంగా పాల్గొనడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. సర్పంచ్ శివయ్య రాజేందర్ రెడ్డి వేడుకల్లో పాల్గొని నృత్యం చేస్తూ సందడి చేశారు.భవానిమాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి బోనాలు సమర్పించారు.అమ్మవారి ఆశీస్సులతో రైతులకు పాడిపంటలు సమృద్ధిగా పండాలని,గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని పిల్లాపాపలతో ప్రతి కుటుంబం ఆనందంగా జీవించాలని భక్తులు అమ్మవారిని ప్రార్థించారు. బోనాల సందర్భంగా ఆలయ పరిసరాలు భక్తులతో కిటకిటలాడాయి. సంప్రదాయ బోనాల వేడుకలను ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించడంతో యాలాలలో పండుగ శోభ నెలకొంది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శోభ రాజు రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు రాపోలు నాగయ్య వార్డ్ సభ్యులు శేఖర్ ఉమేష్, ఆలయ కమిటీ చైర్మన్ హనుమంతు,సుధాకర్ శెట్టి, బసవరాజ్ నవీన్ కుమార్ మ్యాదరి, గ్రామ పెద్దలు మహిళలు యువకులు

## బీజేపీ జిల్లా అధ్యక్షుడు యు రమేష్ కు ఘన సన్మానం

పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం ఉంటుంది

బిజెపి యాలాల్ మండల అధ్యక్షుడు శివకుమార్



**యాలాల్ ఆగస్టు 9 ప్రజా జ్యోతి** తాండూరు ఆగస్టు 9 భారతీయ జనతా పార్టీ (బీజేపీ )జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన యు రమేష్ కుమార్ ను యాలాల మండల బీజేపీ అధ్యక్షుడు శివకుమార్,పలువురు బిజెపి కార్యకర్తలతో కలిసి ఘనంగా సన్మానించారు.ఆదివారం రోజు తాండూరు పట్టణంలోని ఆయన నివాసానికి బిజెపి యాలాలమండల అధ్యక్షుడు శివకుమార్ పలువురు కార్యకర్తలు జిల్లా అధ్యక్షుడు రమేష్ కుమార్ ను కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు చెప్పారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు కూడా సముచిత స్థానం ఉంటుందని గుర్తు చేశారు. రమేష్ కుమార్ పార్టీ కోసం చేసిన ప్రతిఫలం నేడు లభించింది అని చెప్పారు. జిల్లా అధ్యక్షుడుగా ఎన్నికవ్వడం యువతలో మరింత జోష్ నింపిందన్నారు. రానున్న ఎన్నికల నాటికి బిజెపి పార్టీ బలమైన శక్తిగా ఎదుగుతుందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు నారాయణ రెడ్డి,మాజీ అధ్యక్షుడు యాదగిరి,ఉప సర్పంచలు వెంకటేశం,మద్దూర్ శంకర్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి అరుణ్,ఎం రమేష్ మండలానికి చెందిన బిజెపి కార్యకర్తలు అభిమానులు ఉన్నారు.

## వైభవంగా ముదిరాజ్ కుల దైవం పెద్దమ్మ తల్లి బోనాలు

అంగరంగ వైభవంగా అమ్మవారి ఉత్సవాలు

భారీగా తరలివచ్చిన గ్రామ ప్రజలు



**బంట్వారం ఆగస్టు 09 (ప్రజాజ్యోతి):** బంట్వారం మండల కేంద్రంలోని ముదిరాజ్ కుల దైవం పెద్దమ్మ తల్లి బోనాల పండుగ వేడుక అంగరంగ వైభవంగా నిర్వహించారు, కుల పెద్దల ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల సంబురాలు పోతరాజుల విన్యాసాలు భక్తి భజనలతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. మహిళలు అమ్మవారికి బోనాలు సమర్పించి అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు, అమ్మవారిని దర్శించేందుకు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేశారు, అనంతరం ముదిరాజ్ సంఘం సభ్యులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొని ఆనందింపచేశారు. ఈ కార్యక్రమంలో బంట్వారం గ్రామ ముదిరాజ్ సంఘం సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ యూత్ కాంగ్రెస్ 66 వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



**కుల్కచర్ల మండలం (ప్రజా జ్యోతి)** ఆగస్టు 9 కుల్కచర్ల మండల కేంద్రంలో ఇండియన్ యూత్ కాంగ్రెస్ 66 వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేయడం జరిగింది దేశవ్యాప్తంగా యువతలో నాయకత్వ లక్షణాలను పెంపొందించడానికి మరియు ప్రజాసేవలో భాగస్వామ్యం చేయడానికి వేదికగా నిలుస్తుంది తెలిపారు ఈ కార్యక్రమంలోయూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చింతకాయల జంగయ్య మండల అధ్యక్షులు గోపాల్ నాయక్ ఘనపూర్ సర్పంచ్ రవీంద్ర నాయక్ రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మోత్కూర్ వెంకటేష్ డైరెక్టర్ భరత్ రెడ్డి సోషల్ మీడియా కన్వీనర్ భీమ్ భాస్కర్ మండల సోషల్ మీడియా నాయకులు కొమ్ము శ్రీను బాలకృష్ణ బాబయ్య కిన్నెర రాజు మాసగాల రాములు నర్సింలు గణేష్ మొదలగు వారు పాల్గొనడం జరిగింది

## అంబేద్కర్‌నగర్‌లో అంగరంగ వైభవంగా బోనాలు

అమ్మవారికి ప్రత్యేక పూజలు.. భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించిన కాలనీవాసులు





**చేవెళ్ల ఆగస్టు 09(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపల్ 14వ వార్డు పరిధిలోని అంబేద్కర్‌నగర్ కాలనీలో బోనాల ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్‌రెడ్డి, కౌన్సిలర్లు మద్దెల శ్రీనివాస్, బండారి శైలజ ఆగిరెడ్డి తదితరులు ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. కాలనీవాసులంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. భక్తుల సందడితో అంబేద్కర్‌నగర్ కాలనీ పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది.ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి, మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు బండారి ఆగిరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బ్యాగరి రాములు, చేవెళ్ల మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు సున్నపు ప్రవీణ్, కాలనీవాసులు తలారి యాదయ్య, బ్యాగరి శ్రీనివాస్, మద్దెల జంగయ్య, బ్యాగరి సత్తయ్య, బురాన్ రాజు, బద్రి, మద్దెల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## రావులపల్లిలో పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలు



**చేవెళ్ల ఆగస్టు 09(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండల పరిధిలోని రావులపల్లి గ్రామంలో పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలు సమర్పించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గోటూరి రామచెంద్రయ్య గౌడ్, ఉప సర్పంచ్ అనూష అంజన్ కుమార్, పిఏసిఎస్ డైరెక్టర్ కేసారం నరేందర్, మాజీ ఉప సర్పంచ్ నాగి రెడ్డి, ప్రకేష్ రెడ్డి, వార్డు సభ్యులు మల్లేశ్వరిహనుమంత్ గౌడ్, కె.జ్యోతి వెంకటేష్, జైపాల్ రెడ్డి, గోపాల్, మాజీ సర్పంచులు, మాజీ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

## దేవుని ఎర్రవల్లిలో వైభవంగా పోచమ్మ బోనాలు

భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాలు..

పాడిపంటలు సమృద్ధిగా పండాలని మొక్కులు



**చేవెళ్ల ఆగస్టు 09 (ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని దేవుని ఎర్రవల్లి 3వ వార్డులో గ్రామదేవత పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించి భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. సంప్రదాయ దుస్తులు ధరించిన మహిళలు, భక్తులు బోనాలు ఎత్తుకుని ఊరేగింపుగా అమ్మవారి ఆలయానికి చేరుకున్నారు. అనంతరం పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మీనాక్షి సత్యనారాయణ మాట్లాడుతూ.. పోచమ్మ తల్లి దీవెనలతో వర్షాలు సమృద్ధిగా కురవాలని, పాడిపంటలు బాగా పండాలని, గ్రామ ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని భక్తులు అమ్మవారిని వేడుకున్నారు. భక్తుల సందడితో ఆలయ పరిసరాలు పండుగ వాతావరణాన్ని సంతరించుకున్నాయి. ఈ కార్యక్రమంలో బీజేపీ చేవెళ్ల మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి పత్తి సత్యనారాయణ, సామా విట్టల్‌రెడ్డి, సుధాకర్, చీర రమేష్, బేగరి శ్రీనివాస్, శీను కిష్టయ్య, యాదిరెడ్డి, గడ్డిమీది నర్సింలు, రమేష్, సురేష్, శ్రీనివాస్, అన్ని, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## అత్యంత వైభవంగా మహంకాళి బోనాల సందడి

అబ్బురపరిచిన శివసత్తుల, పోతురాజుల విన్యాసాలు





**యాచారం, ఆగస్టు 09 (ప్రజాజ్యోతి):** నందివనపర్తిలో భక్తజన సందోహం నడుమ మహంకాళి అమ్మవారి బోనాలు భక్తిశ్రద్ధలతో కన్నుల పండుగగా అత్యంత వైభవంగా జరిగాయి. డోలు, డప్పు వాయిద్యాల హోరు, భక్తజన సందోహం జోరు నడుమ బోనాలను ప్రధాన కూడళ్లలో వీదుల్లో ఊరేగింపు నిర్వహించారు. భక్తులు ప్రజలు అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. వాయిద్యాల నడుమ అమ్మవారి రాకను సూచించేలా శివసత్తుల, పోతురాజులు ప్రదర్శించిన పూనకాలు, విన్యాసాలు భక్తులను ప్రజలను అబ్బురపరిచాయి. అమ్మవారు ప్రజలందరినీ చల్లగా చూడాలని అమ్మవారి దీవెనలతో సకాలంలో వర్షాలు కురిసి వంటలు బాగా పండాలని ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. బోనాల ఉత్సవాల్లో పలువురు నాయకులు, ప్రజలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బోనాల పర్వదినాన రాజ్ జితేందర్ నాథ్ ప్రత్యేక పూజలు




**అల్వాల్, ఆగస్టు 9 (ప్రజా జ్యోతి)** బోనాల పండుగ సందర్భంగా మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ మచ్చబొల్లారం, అల్వాల్ ప్రాంతాల్లోని పలు అమ్మవారి, గ్రామదేవత ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి దైవ ఆశీస్సులు పొందారు.ప్రజలందరూ సుఖసంతోషాలతో, శాంతియుతంగా జీవించాలని, ప్రతి కుటుంబానికి ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, సుభిక్షం కలగాలని అమ్మవారిని ప్రార్థించినట్లు రాజ్ జితేందర్ నాథ్ తెలిపారు. ప్రజల జీవితాల్లో అభివృద్ధి, ఆనందం వెల్లివిరియడంతో పాటు, ప్రతి ఒక్కరికీ అమ్మవారి కృప, దైవ మార్గదర్శనం లభించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బొబ్బిలి సురేందర్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, శ్రవణ్ ముదిరాజ్, సర్వేశ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో బోనాల వేడుకలు.. అమ్మవారిని దర్శించుకున్న సబితా అనిల్ కిషోర్



**అల్వాల్, ఆగస్టు 9 ప్రజా జ్యోతి** బోనాల పండుగ సందర్భంగా మాజీ కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్ వెంకటాపురం, అల్వాల్ ప్రాంతాల్లోని పలు అమ్మవారి ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి దైవ ఆశీస్సులు పొందారు.బోనాల పర్వదినం సందర్భంగా ప్రజలందరికీ సుఖసంతోషాలు, శాంతి, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం కలగాలని అమ్మవారిని ప్రార్థించినట్లు సబితా అనిల్ కిషోర్ తెలిపారు. ప్రతి కుటుంబం ఆనందంగా, ఆరోగ్యంగా, సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ జీవితంలో అభివృద్ధి సాధించేలా అమ్మవారి కృప, దైవ మార్గదర్శనం లభించాలని ఆకాంక్షించారు.ఈ పర్యటనలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.

## సంస్కృతి సంప్రదాయాలు వెల్లివిరిసేలా సీత్లా పండుగ

ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన బంజారాల వేషధారణలు

సర్పంచ్ కొర్ర అరవింద్ నాయక్ ఆధ్వర్యంలో వేడుకలు



**యాచారం, ఆగస్టు 09 (ప్రజాజ్యోతి):** ప్రకృతిని ఆరాధించే సీత్లా పండుగను సాంప్రదాయ రీతిలో గిరిజనులు అత్యంత వైభవంగా నిర్వహించారు. మంతన్ గౌరెల్లిలో బంజారాల సంస్కృతి సంప్రదాయాలు వెల్లివిరిసేలా ఉత్సవ వేడుకలు ఆద్యంతం అలరించాయి. సర్పంచ్ కొర్ర అరవింద్ నాయక్ ఆధ్వర్యంలో అట్టహాసంగా జరిగిన వేడుకల్లో ప్రజలు భక్తులు భక్తిశ్రద్ధలతో అత్యంత ఉత్సాహాన్ని ప్రదర్శిస్తూ పాల్గొన్నారు. ప్రకృతిని ఆరాధించడం ద్వారా ప్రకృతితో ఉన్న అనుబంధాన్ని ఈ పండుగ తెలియజేస్తుంది. వేడుకల్లో పూర్వీకుల ఆచారాలు ప్రతిబింబించగా బంజారాల సంప్రదాయ వేషధారణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. బంజారా సంస్కృతి, గొప్పతనాన్ని భావితరాలకు చాటిచెప్పే ఈ వేడుక అందరి హృదయాలను హత్తుకుంది. ప్రజలు భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. వర్షాలు విస్తారంగా కురిసి పాడిపంటలతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కోరారు. వేడుకల్లో డిసిసి జిల్లా సెక్రెటరీ సభావట్ మధుకర్ నాయక్, ఉప సర్పంచ్ యాట శ్రీనివాస్, వార్డు సభ్యులు, గ్రామ శాఖ అధ్యక్షుడు అబ్బనగోని సోమయ్య యాదవ్, భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బోనాల వేడుకల్లో కౌన్సిలర్ గోపాల్ రెడ్డి

గంగపుత్రుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం



**చేవెళ్ల ఆగస్టు 09(ప్రజా జ్యోతి):** హైదరాబాద్ సబ్జీ మండీలో నిర్వహించిన శ్రీశ్రీశ్రీ నల్ల పోచమ్మ దేవి, శ్రీశ్రీశ్రీ మహంకాళి అమ్మవార్ల బోనాల వేడుకల్లో చేవెళ్ల మున్సిపాలిటీ పామెన వార్డు కౌన్సిలర్ దవల్ గారి గోపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గంగపుత్రుల సంఘం సభ్యులు ఆయనను ఘనంగా సన్మానించారు. బోనాల వేడుకల్లో భాగంగా అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం కౌన్సిలర్ గోపాల్‌రెడ్డి ని గంగపుత్రుల సంఘం సభ్యులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గంగ పుత్రుల సంఘం మాజీ అధ్యక్షుడు నిరంజన్ బాబు, నాయకులు ఎర్ర గోపాల్, బ్యాగరి విజయ్, గౌండ్ల యాదయ్య, వరుణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో బోనాల పండుగ.. దుర్గం చెరువులో ఆధ్యాత్మిక సందడి



**మోమిన్‌పేట్. ఆగస్టు 9 (ప్రజా జ్యోతి )** వికారాబాద్ జిల్లా మోమిన్‌పేట్ మండల పరిధిలోని దుర్గం చెరువు గ్రామంలో బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలు ఆధ్యాత్మిక వాతావరణంలో ఉత్సాహంగా సాగాయి. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి బోనాలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేకంగా ప్రార్థించారు. బోనాల పండుగ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో దుర్గం చెర్వు గ్రామ సర్పంచ్ లావణ్య మోహన్ మాజీ ఎంపీటీసీ కుషాల్ కుమార్, (పదో బ్లాక్) వార్డు మెంబర్ ఆనందం, మండల్ ఎస్ఎస్సి అధ్యక్షుడు. కృష్ణ. విలేజ్ ఉపాధ్యక్షుడు. ఏం జనార్ధన్. ఎల్.అనంతయ్య.గ్రామ పెద్దలు, మహిళలు, యువతతో పాటు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. సంప్రదాయాలు, ఆచారాలను కాపాడుతూ ప్రతి ఏడాది బోనాల పండుగను ఘనంగా నిర్వహించుకోవడం ఆనందంగా ఉందని గ్రామ పెద్దలు తెలిపారు. బోనాల పండుగ సందర్భంగా గ్రామంలో నెలకొన్న భక్తి వాతావరణం అందరినీ ఆకట్టుకుంది. గ్రామ ప్రజల ఐక్యత, సంప్రదాయాల పట్ల ఉన్న గౌరవానికి ఈ వేడుకలు ప్రతీకగా నిలిచాయి.

# మైసమ్మ తల్లి మమ్ములను దీవించమ్మ

వైభవంగా ఆదర్శనగర్ కట్టమైసమ్మ బోనాల జాతర ఉత్సవాలు

బోనమెత్తిన మున్సిపల్ చైర్‌పర్సన్ పట్లోళ్ల నీరజ బాల్‌రెడ్డి

తాండూరు పట్టణ ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు





**తాండూరు, ఆగస్టు 9, ప్రజా జ్యోతి:** తాండూరు పట్టణంలోని ఆదర్శనగర్‌లో వెలసిన కట్టమైసమ్మ తల్లి బోనాల జాతర ఉత్సవాలు ఆదివారం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆషాఢ మాసం బోనాల ఉత్సవాలను పురస్కరించుకుని ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

ఈ సందర్భంగా తాండూరు మున్సిపల్ చైర్‌పర్సన్ పట్లోళ్ల నీరజ బాల్‌రెడ్డి నిష్ఠతో బోనం ఎత్తుకుని కట్టమైసమ్మ తల్లికి సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని తాండూరు పట్టణ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలపై మైసమ్మ తల్లి కరుణాకటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించారు.

ఈ సందర్భంగా చైర్‌పర్సన్ నీరజ బాల్‌రెడ్డి మాట్లాడుతూ బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని గుర్తు చేశారు. తరతరాలుగా వస్తున్న ఈ ఆధ్యాత్మిక సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. తాండూరు పట్టణ ప్రజలందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

భక్తిశ్రద్ధలతో బోనాల సమర్పణ

బోనాల సందర్భంగా మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి, తలపై అలంకరించిన బోనాలను ఎత్తుకుని అమ్మవారి ఆలయానికి చేరుకున్నారు. అమ్మవారికి బోనం సమర్పించి కుటుంబ సభ్యుల క్షేమం, ఆరోగ్యం, సుఖసంతోషాల కోసం మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ పరిసరాల్లో భక్తుల రాకతో సందడి నెలకొంది. బోనాల జాతర సందర్భంగా డప్పు చప్పుళ్లు, మంగళ వాయిద్యాలు, భక్తుల జైజయధ్వానాలతో ఆలయ పరిసరాలు మార్మోగాయి. మహిళలు భక్తి పాటలు పాడుతూ అమ్మవారిని కొలిచారు. కొందరు భక్తులు తమ మొక్కులను తీర్చుకున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లను ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విఠల్ నాయక్, కమిటీ అధ్యక్షుడు నరేష్ ఆధ్వర్యంలో బోనాల మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ పరిసరాల్లో అవసరమైన ఏర్పాట్లు చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నప్పటికీ ఉత్సవాలు ప్రశాంతంగా కొనసాగేందుకు కమిటీ సభ్యులు సమన్వయంతో పనిచేశారు. ఉత్సవాల్లో పాల్గొన్న పలువురు ప్రముఖులు, నాయకులు, భక్తులను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సన్మానించి బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# శ్రీనివాస్‌పై పోలీసుల దాష్టీకం. . బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి!

పోలీస్‌స్టేషన్ ఎదుట బాధిత కుటుంబం, రైతు సంఘాల ఆందోళన




**మోమిన్‌పేట్. ఆగస్టు 9 (ప్రజా జ్యోతి )** భూ వివాదం కేసులో అరెస్టయిన బూరుగుపల్లి గ్రామానికి చెందిన మేకల శ్రీనివాస్‌ను పోలీసులు తీవ్రంగా కొట్టి హింసించారని ఆరోపిస్తూ బాధిత కుటుంబ సభ్యులు, రైతు సంఘాలు, కార్మిక సంఘాలు, దళిత సంఘాల నాయకులు మోమిన్‌పేట్ పోలీస్‌స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించారు. శ్రీనివాస్‌పై ప్రత్యర్థులు ఇచ్చిన ఫిర్యాదుతో కేసులు నమోదు చేసి అరెస్టు చేశారని, తమ ఫిర్యాదులను మాత్రం పోలీసులు పట్టించుకోలేదని కుటుంబ సభ్యులు ఆరోపించారు. ఆగస్టు ఆరో తేదీన అరెస్టు చేసి కోర్టుకు తరలించిన అనంతరం పరిగి జైలుకు తీసుకెళ్తున్న మార్గంలో పోలీసులు తన భర్తను చేతులు, చెప్పులు, బెల్టులు, కర్రలతో తీవ్రంగా కొట్టారని శ్రీనివాస్ భార్య వసంత ఆరోపించారు.

జైలు నుంచి విడుదలైన శ్రీనివాస్ నడవలేని స్థితిలో ఉండటంతో తొలుత వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో, అనంతరం ప్రైవేట్ నరాల వైద్యశాలలో చికిత్స పొందుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. శ్రీనివాస్‌పై దాడికి పాల్పడ్డారని ఆరోపణలు ఎదుర్కొంటున్న మోమిన్‌పేట్ ఎస్సై భరత్‌భూషణ్‌తో పాటు సంబంధిత పోలీసు సిబ్బందిపై సమగ్ర విచారణ జరిపి, హత్యాయత్నం, ఎస్సీ--ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు. అలాగే తమ భూమిలోకి అక్రమంగా ప్రవేశించి దాడికి పాల్పడ్డారని ఆరోపిస్తున్న మంతనకాడి కృష్ణంరాజు, మంతనకాడి విక్రంరాజులపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. బాధిత కుటుంబానికి రక్షణ కల్పించాలని, న్యాయం చేయకపోతే జిల్లా ఎస్పీ కార్యాలయం ఎదుట పెద్దఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో మాసయ్య, కే.బాబు, ఎన్.బాబు, మానేయ, కుటుంబ సభ్యులు వసంత, మేకల దశరథ్, అశోక్, శేఖర్, రామయ్య, ఎన్.శేఖర్, ఎన్.ముత్యాలు, మహిపాల్, ఎస్.ప్రభు రాజు తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య పోరాటానికి 'క్విట్ ఇండియా' కొత్త శక్తినిచ్చింది

చారిత్రాత్మక క్విట్ ఇండియా ఉద్యమం స్వాతంత్ర్య సంగ్రామానికి కొత్త శక్తిని అందించిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఈ ఉద్యమ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం ఆయన స్వాతంత్ర్య సమరయోధులకు ఘనంగా నివాళులర్పించారు. వారి ధైర్యసాహసాలు, త్యాగాలు రాబోయే తరాలకు ఎల్లప్పుడూ స్ఫూర్తినిస్తూనే ఉంటాయని ప్రధాని పేర్కొన్నారు. ఆగస్టు విప్లవంలో పాల్గొన్న నేతలను, సమరయోధులను స్మరించుకుంటూ ప్రధాని మోదీ 'ఎక్స్'లో ఒక పోస్ట్ చేశారు. "మహాత్మా గాంధీ నాయకత్వ స్ఫూర్తితో ప్రారంభమైన క్విట్ ఇండియా ఉద్యమం మన స్వాతంత్ర్య పోరాటానికి నూతన ఉత్తేజాన్ని ఇచ్చింది. వలస పాలన నుంచి విముక్తి పొందాలన్న మన ప్రజల అచంచల సంకల్పాన్ని ఇది ప్రతిబింబించింది. ఈ ఉద్యమంలో పాల్గొన్న వారందరినీ స్మరించుకుంటున్నాను. వారి ధైర్యం ప్రతి భారతీయుడికి ఎప్పటికీ స్ఫూర్తిదాయకమే" అని మోదీ తన సందేశంలో తెలిపారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా క్విట్ ఇండియా ఉద్యమకారులకు నివాళులర్పించారు. ఈ ఉద్యమం దేశప్రజలందరినీ ఏకతాటిపైకి తెచ్చిందని, 'డూ ఆర్ డై' (చేయండి లేదా చావండి) అనే సంకల్పాన్ని, అద్వితీయమైన ధైర్యాన్ని వారిలో నింపిందని ఆయన గుర్తు చేసుకున్నారు. జాతి ప్రయోజనాలకు ప్రథమ స్థానం ఇస్తూ, స్వదేశీని ప్రోత్సహిస్తూ ఆత్మనిర్భర్, వికసిత భారత్ లక్ష్యాల కోసం పనిచేయడానికి ఈ రోజు స్ఫూర్తినివ్వాలని ఆయన పిలుపునిచ్చారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సైతం ఉద్యమకారుల ధైర్యాన్ని, త్యాగాలను స్మరించుకున్నారు. 'డూ ఆర్ డై' నినాదంతో సమరయోధులు జాతీయ చైతన్యాన్ని రగిలించి స్వాతంత్ర్య పోరాటానికి ఒక నిర్ణయాత్మక దిశను చూపారని ఆయన పేర్కొన్నారు. 1942 ఆగస్టు 8న బొంబాయిలో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ 'క్విట్ ఇండియా' తీర్మానాన్ని ఆమోదించిన తర్వాత ఈ ఉద్యమం ప్రారంభమైంది. అప్పుడు మహాత్మా గాంధీ 'డూ ఆర్ డై' అనే చారిత్రాత్మక పిలుపునిచ్చారు. బ్రిటిష్ పాలన అంతం కావాలని డిమాండ్ చేశారు. బ్రిటిష్ ప్రభుత్వం కఠినంగా అణిచివేసినప్పటికీ, దేశవ్యాప్తంగా నిరసనలు, సమ్మెలు వెల్లువెత్తాయి. భారత స్వాతంత్ర్య పోరాట తుది దశలో ఇది ఒక మహోద్యమంగా నిలిచింది

## నల్సార్ స్నాతకోత్సవానికి సీజేఐ వద్దు..

హైదరాబాద్‌లోని ప్రతిష్ఠాత్మక నల్సార్ యూనివర్సిటీ ఆఫ్ లా స్నాతకోత్సవానికి భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్‌ను ముఖ్య అతిథిగా ఆహ్వానించడాన్ని వ్యతిరేకిస్తూ విద్యార్థులు నిరసన గళం విప్పారు. ఈ మేరకు దాదాపు 450 మంది విద్యార్థులు సంతకాలు చేసి విశ్వవిద్యాలయ యాజమాన్యానికి ఒక లేఖ రాశారు. ఈ పరిణామం తెలంగాణ న్యాయ విద్యా వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. వివరాల్లోకి వెళితే, 2026 బ్యాచ్ స్నాతకోత్సవానికి సీజేఐ జస్టిస్ సూర్యకాంత్‌ను ముఖ్య అతిథిగా ఆహ్వానించే ప్రతిపాదనను విద్యార్థులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఢిల్లీలో జరిగిన నీట్ నిరసనలపై సుప్రీంకోర్టులో జూలై 22న జరిగిన విచారణ సందర్భంగా సీజేఐ నేతృత్వంలోని ధర్మాసనం చేసిన వ్యాఖ్యలే ఈ నిరసనకు ప్రధాన కారణం. ఆ రోజు విచారణ సందర్భంగా, నిరసనకారులపై పోలీసుల చర్యకు సంబంధించిన వీడియోలపై సుమోటో విచారణ చేపట్టడానికి ధర్మాసనం నిరాకరించింది. ఈ క్రమంలో సీజేఐ, "వీడియోలు చూసే ఆసక్తి మాకు లేదు," "మా సమయాన్ని, మీ సమయాన్ని వృథా చేయకండి" వంటి వ్యాఖ్యలు చేశారని విద్యార్థులు తమ లేఖలో పేర్కొన్నారు. సీజేఐ వ్యాఖ్యలు అసంబద్ధంగా, బాధ్యతారహితంగా ఉన్నాయని, అందుకే ఆయనను స్నాతకో త్సవానికి పిలవరాదని వారు డిమాండ్ చేస్తున్నారు. తమ డిమాండ్‌కు మద్దతుగా విద్యార్థులు ఇప్పటికే ఒక పూట భోజనం చేయకుండా నిరసన తెలిపారు. తమ అభ్యర్థనను యాజమాన్యం పట్టించుకోకపోతే, వారం రోజుల నోటీసు ఇచ్చి ఆందోళనలు మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. అయితే, నల్సార్ యాజమాన్యం స్నాతకోత్సవం తేదీని గానీ, ముఖ్య అతిథిని గానీ అధికారికంగా ఇంకా ప్రకటించలేదు. కానీ, ప్రతి ఏటా సీజేఐని స్నాతకోత్సవానికి ఆహ్వానించడం నల్సార్‌లో ఒక సంప్రదా యంగా వస్తోంది. కాగా, సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ విద్యార్థుల నిరసనను ఎదుర్కోవడం ఇది రెండోసారి. ఈ నెల మొదట్లో ముంబైలోని టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్‌లో జరగాల్సిన 86వ స్నాతకోత్సవానికి కూడా ఆయనే ముఖ్య అతిథిగా హాజరు కావాల్సి ఉంది. అయితే, ఎస్ఎఫ్ఐ అనుబంధ విద్యార్థులు నిరసన తెలిపే అవకాశం ఉందన్న ఇంటెలిజెన్స్ సమాచారంతో ఆ కార్యక్రమాన్ని చివరి నిమిషంలో వాయిదా వేశారు. ఇప్పుడు టిస్ తర్వాత నల్సార్‌లోనూ అదే పరిస్థితి పునరావృతం కావడం గమనార్హం. విద్యార్థుల లేఖతో నల్సార్ యాజమాన్యం ఇప్పుడు ఇరకాటంలో పడింది.

# అంగరంగ వైభవంగా కట్ట మైసమ్మ భోనాలు



**దోమ ఆగస్టు 09 (ప్రజాజ్యోతి) :** మండల పరిధిలోని మోత్కూర్ గ్రామంలో ఆదివారం శ్రీ శ్రీ శ్రీ కట్ట మైసమ్మ అమ్మ వారికి గ్రామ ప్రజలు డప్పు వాయిద్యాలతో,పోతురాజు,శివ సత్తుల నృత్యాలతో వెళ్ళి భోనాలు సమర్పించి తమ మొక్కలు తీర్చుకున్నారు. అదేవిధంగా గ్రామ పెద్దలు గుడికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ భోనాల పండుగ లో మోత్కూర్ గ్రామంలో ని వివిధ పార్టీల నాయకులు,గ్రామ పెద్దలు,ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ఎమ్మెల్యే టీఆర్ఆర్ నివాసంలో కేక్ కట్ చేసి సంబరాలు



**పరిగి, ఆగష్టు 09 (ప్రజాజ్యోతి):** పరిగి పట్టణంలో ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి (టీఆర్ఆర్) నివాసంలో యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. పరిగి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎర్రగడ్డపల్లి జగన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.

ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి యూత్ కాంగ్రెస్ వెన్నెముక వంటిదని అన్నారు. పార్టీ సిద్ధాంతాలను గల్లీ నుంచి ఢిల్లీ వరకు తీసుకెళ్లడంలో యువత కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. సమాజ అభ్యున్నతి కోసం యువత ముందుండి పనిచేయాలని, దేశ భవిష్యత్తుకు యువశక్తి దిక్సూచిగా నిలవాలని అన్నారు. యువత రాజకీయాల పట్ల ఆసక్తి పెంచుకుని ప్రజా సేవలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఉపాధ్యక్షుడు నవాజ్, యూత్ కాంగ్రెస్ వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి, పీఏసీఎస్ డైరెక్టర్ నాగవర్ధన్, జిల్లా ప్రధాన కార్యదర్శి మీర్జా, పరిగి పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గౌతమ్, దోమ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, పరిగి మండల అధ్యక్షుడు నివాస్ చారి, గణేష్, ఫెరోజ్, అబు, మణికంఠ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## యువతకు ఐవైసి ఎప్పుడూ తోడుంటుంది

నీట్ పేపర్ లీకేజీకి వ్యతిరేకంగా ఆందోళన చేసిన విద్యార్థులపై పోలీసుల దాడి ఘటనకు సంబంధించి కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పందించకపోవటాన్ని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తప్పుబట్టారు. అమిత్ షా ఏదో ఒకరోజు సమాధానం చెప్పక తప్పదన్నారు. ప్రధాని మోదీ విద్యార్థులకు క్షమాపణలు చెప్పటానికి బదులు వారినే క్షమిస్తున్నానని ప్రకటించటం విడ్డూరంగా ఉందన్నారు. ప్రయాగ్‌రాజ్‌లో శనివారం జరిగిన 'ఛాత్రోంకీ గూంజ్?' (విద్యార్థుల ప్రతిధ్వని) కార్యక్రమంలో ఓ విద్యార్థి తనతో పంచుకున్న ఆవేదనను రాహుల్ 'ఎక్స్' ద్వారా ఆదివారం పంచుకున్నారు.

ఉన్న భూమి అమ్మి, అదీ చాలక అప్పులు చేసి మరీ పరీక్షకు సిద్ధమైతే చివరికి దక్కిందేమీ లేదని బాధిత విద్యార్థి వాపోయినట్లు రాహుల్? చెప్పారు. ఇప్పుడు తనకు ఏదారీ కనిపించటం లేదని అతడు తనతో చెప్పినట్లు తెలిపారు. ఇది ఆ విద్యార్థి వైఫల్యం కాదని, అతని కష్టానికి తగిన ప్రతిఫలం ఇవ్వలేని ప్రస్తుత వ్యవస్థ వైఫల్యమని ఆయన విమర్శించారు. యువతే దేశానికి వెలుగు అని, వారికి తమ పార్టీ పూర్తి అండగా ఉంటుందని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు.

**'యువతకు ఐవైసి ఎప్పుడూ తోడుంటుంది'**

ఇండియన్ యూత్ కాంగ్రెస్ (ఐవైసీ) వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా సంస్థ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. భారతదేశపు గొప్ప బలం యువతేనని ఆయన పేర్కొన్నారు. అలాగే, యువ భారతీయులకు తమ గళాలను, ఆందోళనలను వినిపించడానికి, తమ హక్కులు, కలలు, ఆకాంక్షల కోసం పోరాడటానికి ఒక వేదికను అందించడంలో ఐవైసికి ఉన్న ప్రాముఖ్యాన్ని ఎక్స్?లో ప్రస్తావించారు."ఐవైసీ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఇండియన్ యూత్ కాంగ్రెస్ సభ్యులందరికీ శుభాకాంక్షలు. భారతదేశపు అతిపెద్ద బలం దాని యువతే. యువ భారతీయులకు ఒక వేదికను అందించడంలో ఐవైసికి అద్భుతమైన చరిత్ర ఉంది. యువత తమ గొంతుకనను వినిపించడంలో, వారి సమస్యలను లేవనెత్తడంలో, వారికి వ్యతిరేకంగా రూపొందించిన వ్యవస్థతో పోరాడడంలో, ఐవైసి ప్రతి అడుగులోనూ వారికి అండగా నిలుస్తుంది" అని ఆ పోస్ట్‌లో పేర్కొన్నారు. కాగా, రాహుల్ గాంధీ ఉత్తర్?ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లోని కెపి గ్రౌండ్‌లో శనివారం 'ఛత్రోన్ కీ గూంజ్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిరుద్యోగ సమస్యపై కేంద్ర ప్రభుత్వంపై తీవ్రంగా విమర్శలు గుప్పించారు.

**ఐవైసీని ఎప్పుడు స్థాపించారు?**

భారత జాతీయ కాంగ్రెస్ యువజన విభాగమైన భారత యువజన కాంగ్రెస్ 1960 ఆగస్టు 9న స్థాపించారు. ఈ పార్టీ గతంలో కాంగ్రెస్ పార్టీలోనే ఒక భాగంగా ఉండేది. ఆ తర్వాత,అప్పటి ప్రధానమంత్రి ఇందిరా గాంధీ దీనిని ఒక అనుబంధ సంస్థగా ఏర్పాటు చేశారు. ప్రస్తుతం, ఈ సంస్థలో రెండు కోట్లకు పైగా సభ్యులు ఉన్నారు. ఈ సంస్థ 'శక్తి సూపర్ షీ' అనే ప్రచారంతో సహా అనేక కార్యక్రమాలను నిర్వహిస్తోంది0. అయితే, వీటి ప్రధాన లక్ష్యం కాంగ్రెస్ పార్టీతో మహిళల దేశవ్యాప్త అనుబంధాన్ని, భాగస్వామ్యాన్ని పెంపొందించడం, బలోపేతం చేయడం. ఇతర కార్యక్రమాల్లో భారత్ జోడో నాయకత్వ కార్యక్రమం, పెహ్లే ఓటు, ఇందిరా ఫెలోషిప్, యువత హక్కుల కోసం గళం విప్పడం వంటివి ఉన్నాయి. ప్రస్తుతం ఉదయ భాను చిబ్, కృష్ణ అల్లవారు ఈ సంస్థకు అధ్యక్షుడిగా, సంయుక్త కార్యదర్శిగా పనిచేస్తున్నారు.

**ఆదివాసీలే అసలైన యజమానులు**

ప్రపంచ ఆదివాసీ దినోత్సవం(ఆగస్టు 9) సందర్భంగా దేశంలోని ఆదివాసీ సోదర సోదరీమణులందరికీ రాహుల్? గాంధీ ఎక్స్?లో శుభాకాంక్షలు తెలియజేశారు. ఆదివాసీలే దేశపు అసలైన యజమానులని, వారి విభిన్న సంస్కృతి, సంప్రదాయాలు భారతదేశానికి లభించిన అమూల్యమైన వారసత్వ సంపదగా ఆయన కొనియాడారు.